వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 29, ఆగష్టు 2025 | 16 పేజీలు






## ఉపాధిలో

# చేతివాటం

2 లో..

### చర్యలు ఉన్నట్లేనా..తూతు మంత్రమేనా..?

మల్హర్‌రావు, ఆగష్టు 28, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలకేంద్రమైన తాడిచర్ల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన 16వ ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమంలో గడచిన ఆర్థిక సంవత్సరంలో తాడిచర్లలో చేపట్టిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో జరిగిన భారీ అవకతవకలు బయట పడ్డాయి. సామాజిక తనిఖీ నిర్వహించిన అధికారులు సభలో ప్రవేశపెట్టిన నివేదికలో నమ్మలేని నిజాలు వెలుగులోకి వచ్చాయి.

ఉపాధి పనులల్లో భారీగా అవకతవకలు..!

ప్రజల సోమ్ము దుర్వినియోగంలో అధికారుల మార్కు..!

ఇజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మండలంలోనే ఇంతా అవినీతినా..?

తాడిచర్ల ఫీల్డ్ అసిస్టెంట్‌పై వేటు పడేనా...!

గణేష్ నిమజ్జనం

## ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు

ఎంపీ డా, కడియం కావ్య, సిపి ప్రీత్ సింగ్, కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి నిమజ్జన ప్రాంతాల పరిశీలన..



2 లో..

మాన్ సూన్ బృందాలు

## అప్రమత్తంగా ఉండాలి

బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్... జవహర్ నగర్ గోపాల్ పూర్ ప్రాంతాలలో క్షేత్రస్థాయి సందర్శన...



2వ పేజీలో...

వారం రోజుల్లో మోగనున్న పంచాయతీ

# నగరా..!



హైకోర్టు తీర్పుతో ప్రభుత్వం ముందడుగు.. ఆశావహులకు తీపి కబురు

2 లో..

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త : ఎట్టకేలకు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ వారం రోజుల్లో ప్రకటించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుంది హైకోర్టు తీర్పుతో సెప్టెంబర్ లోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహిం చాలని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ.. ఆ తర్వాత సర్పంచ్ ఎలక్షన్స్ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది... రాబోయే పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వే షన్లను 42 శాతానికి పెంచు తూ జీవో ఇవ్వాలని భావిస్తున్న ప్రభుత్వం దానిపై ఎవరైనా కోర్టుకు వెళ్తే.. అది ఆగిపోతే, పార్టీ పరంగా ఇవ్వాలని నిర్ణయం ఎన్నికల ప్రక్రియను స్పీడప్ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘంసెప్టెంబర్ 2న ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఆదేశాలు జారీ చేయడానికి ప్రయత్నం చేస్తోంది.

# వారం రోజుల్లో మోగనున్న పంచాయతీ నగరా

## హైకోర్టు తీర్పుతో ప్రభుత్వం ముందడుగు.. ఆశావహులకు తీపి కబురు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

ఎట్టకేలకు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ వారం రోజుల్లో ప్రకటించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుంది హైకోర్టు తీర్పుతో సెప్టెంబర్ లోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ.. ఆ తర్వాత సర్పంచ్ ఎలక్షన్స్ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది...రాబోయే పంచాయతీ ఎన్నికల్లోబీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ జీవో ఇవ్వాలని భావిస్తున్న ప్రభుత్వందానిపై ఎవరైనా కోర్టుకు వెళ్తే..అది ఆగిపోతే, పార్టీ పరంగా ఇవ్వాలని నిర్ణయంఎన్నికల ప్రక్రియను స్పీడప్ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘంసెప్టెంబర్ 2న ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఆదేశాలు జారీచేయడానికి ప్రయత్నం చేస్తోందిహైదరాబాద్, స్థానిక సంస్థల ఎన్నికలను వచ్చే నెలలోనే నిర్వహిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం సెప్టెంబర్ మొదటి వారంలో షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేసింది. ప్రభుత్వం నుంచి అందిన సంకేతాలతో గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ఓటరు జాబితాల సవరణ, తుది జాబితా ప్రచు రణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం నోటిఫికేషన్ జారీ చేశారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజ ర్వేషన్ల అమలు కోసం ఏడాదిన్నర కాలంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తూవచ్చింది. కానీ, అసెంబ్లీలో ఆమోదించి పంపిన బీసీ బిల్లులు. పం చాయతీరాజ్ చట్టం 2018కి చేసిన సవరణ ఆర్డి నెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గర పెండింగ్లో పడింది.బిల్లుల ఆమోదం విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ కు సుప్రీంకోర్టు విధించిన గడువు కేసు విచారణకు హాజరైన రాష్ట్ర ప్రభుత్వం తన అభి ప్రాయాన్ని వెల్లడిం చింది. కానీ, ఆ కేసు ఎప్పటి వరకు కొన సాగుతుందో తెలియదు. అయితే.. సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు విధించిన గడువు దగ్గర పడుతున్నది.పంచాయతీల్లో పాలక వర్గాలు లేక పోవడంతో ఏడాదిన్నర నుంచి ఫైనాన్స్ కమిషన్ నుంచి గ్రామాలకురావాల్సిన రూ.2,600కోట్లకు పైగా ఫండ్స్ నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చివరి ప్రయత్నంగా బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ జీవో ఇవ్వాలని భావిస్తు న్నది.ఒకవేళ దానిపై ఎవరైనా కోర్టుకు వెళ్తే అది ఆగిపోతే, అధికార పార్టీపరంగా 42 శాతం రిజర్వే షన్లు ఇస్తామని ప్రకటించి, మిగతా పార్టీలు కూడా అమలు చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో అప్పీల్ చేయాలని భావిస్తున్నది. ఇప్పటికే బీజేపీ కూడా పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించింది.

### వారం వ్యవధిలో..

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని అధికారులు సూత్రప్రాయంగా నిర్ణయించారు. ఆ తర్వాత వారం వ్యవధిలోనే సర్పంచ్ ఎన్నికలు జరిపేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రక్రియ అంతా పూర్తయ్యేందుకు కనీసం 30 నుంచి 35 రోజుల సమయం పడుతుందని రాష్ట్ర ఎన్నికల కమిషన్ వర్గాలు వెల్లడించాయి. దీంతో సెప్టెంబర్ చివరి వారంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు ఆ తర్వాత అక్టోబర్ మొదటి వారంలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే అవకాశం కనిపిస్తున్నది. సిబ్బందికి ఇప్పటికే ఎన్నికల శిక్షణ పూర్తయింది. మహారాష్ట్ర, గుజరాత్ నుంచి బ్యాలెట్ బాక్సులు రాష్ట్రానికి చేరుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లపై గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి.. ఆ జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇస్తే.. దాని ప్రకారం షెడ్యూల్ నోటిఫికేషన్ ఇవ్వనున్నారు.

### సెప్టెంబర్ 2న ఓటరు తుది జాబితా

రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎప్పుడు ప్రకటన వచ్చినా.. ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం రెడీ అయింది. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ఓటరు జాబితాల సవరణ, ప్రచురణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం నోటిఫికేషన్ జారీ చేశారు. వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాలు, ఎంపీటీసీల పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేయాలని కలెక్టర్లు, జిల్లా ఎన్నికల సంఘం అధికారులను ఆదేశించారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మున్సిపాల్టీలను ప్రకటించడంతో 71 పంచాయతీలు మున్సిపాల్టీలు, నగర పాలక సంస్థల్లో విలీనమయ్యాయి. దీంతో పోలింగ్ స్టేషన్లు, ఓటరు జాబితాలో మార్పులు చోటుచేకున్నాయి. దీనికితోడు 18 ఏండ్లు నిండినవారు ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవడంతో ఓటర్ల సంఖ్యలో కూడా తేడాలు వచ్చాయి. చనిపోయినవారి వివరాలను ఓటరు జాబితా నుంచి తొలగించారు.దీంతో తాజాగా ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాలను రూపొందించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ నెల 28న వార్డులవారీగా ఓటరు జాబితాలను గ్రామ పంచాయతీ, మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శించనున్నారు. 29న జిల్లాస్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులు, 30న మండల స్థాయి ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారు.గ్రామీణ, అసెంబ్లీ ఓటర్లను వార్డుల వారీగా గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాలోకి పునః సర్దుబాటు చేయడంపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 28 నుంచి 30 వరకు స్వీకరిస్తారు. ఈ అభ్యంతరాలను జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) ఈ నెల 31లోపు పరిష్కరిస్తారు. సెప్టెంబర్ 2 ఓటరు తుది జాబితా ప్రకటిస్తారు.



# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు

### ఎంపీ డా, కడియం కావ్య, సిపి ప్రీత్ సింగ్, కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయితో కలిసి నిమజ్జన ప్రాంతాల పరిశీలన...

వరంగల్ క్రైం ఆగస్టు28 ప్రభాత వార్త : గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య, సిపి ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాలు అధికారులను ఆదేశించారు.గురువారం వారు జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయితో కలసి వరంగల్ నగరంలోని చిన్న వడ్డేపల్లి చెరువు తదితర గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 5న నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్ధం గణేష్ నిమజ్జమం సులభంగా జరుగుటకు నిమజ్జన ప్రాంతాల్లో బ్యారికేడింగ్ ను ఏర్పాటు చేయాలని, తగినంత క్రేన్లు, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. కోట చెరువులో నిమజ్జనం నిషేదించబడినందున చిన్న వడ్డేపల్లి చెరువులో ఎక్కువ విగ్రహాలు వచ్చే ఆస్కారం ఉన్నందున నిమజ్జనం సమయంలో రద్దీని నియంత్రించడం, ప్రజల భద్రత వంటి అంశాలపై దృష్టి సారించాలని అధికారులకు వారు సూచించారు. ఆయా నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని జిడబ్ల్యూ ఎంసీ అధికారులను ఆదేశించారు. జిడబ్ల్యూ ఎంసీ, నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా చూడాలని అన్నారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో జరిగే విధంగా చూడాలని, చెరువులో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటు లో ఉండేలా సంసిద్ధం గా ఉండాలని అన్నారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డీసీపీలు రాయల ప్రభాకర్, షేక్ సలీమా, వరంగల్ సబ్ డివిజన్ ఎస్పి శుభం ప్రకాష్, రెవెన్యూ, జిడబ్ల్యూ ఎంసీ, నీటిపారుదల, విద్యుత్తు, పోలీసు , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిలో చేతివాటం

### ఉపాధి పనులల్లో భారీగా అవకతవకలు..! ఆది నుండి ఆరోపణలే..

### -ప్రజల సోమ్ము దుర్వినియోగంలో అధికారుల మార్కు..!

### -ఇజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మండలంలోనే ఇంతా అవినీతినా..?

### -తాడిచర్ల ఫీల్డ్ అసిస్టెంట్‌పై వేటు పడేనా...!

**మల్హార్‌రావు, ఆగష్టు 28, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్‌రావు మండలకేంద్రమైన తాడిచర్ల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన 16వ ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమంలో గడచిన ఆర్థిక సంవత్సరంలో తాడిచర్లలో చేపట్టిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో జరిగిన భారీ అవకతవకలు బయట పడ్డాయి. సామాజిక తనిఖీ నిర్వహించిన అధికారులు సభలో ప్రవేశపెట్టిన నివేదికలో నమ్మలేని నిజాలు వెలుగులోకి వచ్చాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో హరితహారంలో నాటిన మొక్కల్లో మోకాపై సగం మొక్కలు లేకపోవడం, పంపిణీ చేసిన లెక్కలు పూర్తి వివరాలు నమోదు చేయలేదని అధికారులు సభకు నివేదించారు. ఉపాది పనులకు వెళ్లకుండా ఇంటివద్ద ఉన్నవారి పేర్లను మస్టర్ రోల్లో నమోదు చేసి కూలి డబ్బులు చెల్లించారని తెలిపారు. ఒక్కరికి బదులు మరొకరు పనులకు వెళ్లడం, తాడిచర్ల ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ మేడగాని రాజయ్య కొడుకు, కోడలు పనులకు వెళ్లకున్న సదరు వ్యక్తుల యొక్క జాబ్ కార్డుపై పూర్తి హాజరు నమోదు చేసి కూలి డబ్బులు చెల్లించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ అక్రమాలపై సంబంధించిన ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా..లేక కంటి తుడుపు చర్యగా చేతులు దులుపుకుంటారో వేచి చూడాలని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# మొక్కుబడిగా సామాజిక తనిఖీ సభలు..

### లక్ష్యం ఘనం..అమలులో నిర్వీఘ్నం...

### ప్రజలకు అందని ప్రజావేదిక సమాచారం..

### రూ.65,342ల సోమ్ము రికవరికి ఆదేశం

మండలకేంద్రమైన తాడిచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమని ప్రజలు ఎవరూ లేకుండానే అధికారులు విజయవంతంగా పూర్తి చేశారు. మండల స్థాయిలో నిర్వహించిన తనిఖీ ప్రజా వేదికపై అధికారులు, సిబ్బంది గ్రామాలలో ప్రచారం చేయడంలో తీవ్రంగా వైఫల్యం చెందారు. మండల పరిధిలోని వివిధ గ్రామపంచాయతీలలో ఏప్రిల్ 1 2024 నుండి మార్చి 31 2025 ఆర్థిక సంవత్సరానికి గాను 4,07,38522 రూపాయలతో మొత్తం 177 పనులను నిర్వహించినట్టు ఉపాధి హామీ అధికారులు సభలో వెల్లడించారు. తాడిచర్ల మరియు ఇతర గ్రామ పంచాయతీలలో అనేక అవకతవకల ను గుర్తించిన ఉన్నత అధికారులు ఉపాధి హామీ సిబ్బంది నుండి 65,342 రూపాయల సొమ్మును రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, డిఆర్‌డిఓ బాలకృష్ణ, డివిసి రూబీ నా, ధరమ్ సింగ్, శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇప్ప మొండయ్య, ఏపీవో గిరి హరీష్, టెక్నికల్ అసిస్టెంట్లు, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మాన్ సూన్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్... జవహర్ నగర్ గోపాల్ పూర్ ప్రాంతాలలో క్షేత్రస్థాయి సందర్శన....

**వరంగల్ జిల్లా బ్యూరో, 28ఆగస్టు, ప్రభాత వార్త** మాన్ సూన్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. గురువారం హనుమకొండ పరిధిలోని జవహర్ నగర్ గోపాల్ పూర్ ప్రాంతాలలో గల లోతట్టు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి లో పర్యటించి వర్షాలు కురుస్తున్న క్రమం లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అప్రమత్తత ప్రకటించిన నేపథ్యంలో మాన్ సూన్ బృందాలు ఏలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనడానికి సంసిద్ధంగా ఉండాలని వార్డుల వారిగా నియమించిన సానిటేషన్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు తలెత్త కుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ రవికుమార్ డి ఈ సారంగం,సానిటరీ ఇన్స్పెక్టర్ లు ప్రకాశ్, ఇస్రం శ్రీను పాల్గొన్నారు.



# శిథిలావస్థలో ఉన్న దాశరథి గ్రంథాలయం

**-గ్రంథాలయాన్ని పరిశీలించిన జాగృతి సంస్థ**

**చిన్నగూడూరు,ఆగస్టు28,ప్రభాతవార్త:**

ప్రముఖ కవి దాశరథి పేరు మీద చిన్నగూడూరు మండలకేంద్రంలో కమిటీ వేసుకొని దాశరథి సోదరుల జ్ఞాపకార్థం దాశరథి గ్రంథాలయాన్ని 2012లో పాత గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ గ్రంథాలయంలో 4వేల వరకు సాహితి గ్రంథాలు ఉన్నాయి. ప్రతిరోజు అరడజన్ పేపర్లు వచ్చేవి. దీంతో గ్రామస్థులు యువత మొబైల్‌కు దూరమై గ్రంథాలయం వైపు వచ్చేవారు. 2020సంవత్సరంలో భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రంథాలయాన్ని మూసివేశారు.



-గ్రంథాలయాన్ని పరిశీలించిన జాగృతి సభ్యుడు:

తెలంగాణ రాష్ట్ర జాగృతి సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దృష్టికి గ్రంథాలయ విషయాన్ని తీసుకెళ్లడంతో రాష్ట్ర అధికార ప్రతినిధి నలమాస శ్రీకాంత్‌ని పంపారు. ఈ మేరకు గురువారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ గాడిపెల్లి సత్యనారాయణ శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయాన్ని చూపించి పునర్నిర్మాణానికి సహకరించాలని తెలిపారు. జాగృతి జిల్లా అధ్యక్షుడు గంధసిరి వేణు, బ్రహ్మం, నగేష్, సోమన్న, యాదగిరి, శ్రీరాములు, అనిల్, జీవన్, భాస్కర్, వీరప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు జీపీ ఉద్యోగి మృతి

**బచ్చన్నపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :**



గ్రామపంచాయతీ ట్రాక్టర్‌పై నుండి ప్రమాదవశాత్తు జారిపడి జీపీ ఉద్యోగి మృతి చెందిన సంఘటన బసిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మృతుడి భార్య జక్కుల మణెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జక్కుల అంజనేయులు (48) బసిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో గత నాలుగు నర సంవత్సరాల నుండి మల్టీపర్పస్ వర్కర్ జీపి ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం గ్రామపంచాయతీ విధుల్లో భాగంగా గ్రామంలో ఉన్న చెత్తను గ్రామపంచాయతీ టాక్టర్‌పై సేకరించి తీసుకొని బసిరెడ్డిపల్లి గ్రామ శివారులోని డంపింగ్ యార్డ్‌లో పడవేసేందుకు ట్రాక్టర్‌తో వెళ్ళాడు. ట్రాక్టర్ నడుపుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడి ట్రాక్టర్ మృతుడి పైనుండి వెళ్లడంతో మృతి చెందినట్లు మృతుడి బంధువులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఎస్సై హమీద్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వాహన చోదకులు సరైన ధ్రువపత్రాలు కలిగిఉండాలి

**నర్మెట, ఆగస్టు 28 ప్రభాతవార్త :**



వాహన చోదకులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్సై నైనాల నగేష్ అన్నారు. నర్మెట మండలకేంద్రం చౌరస్తాలో గురువారం సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేసిన ఆయన మాట్లాడారు. ద్విచక్ర వాహదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు అప్పగించరాదని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని, రవాణా నేరమన్నారు. జనగామ రహదారిలో గానుగపాడువాగులో లారీ ప్రమాదవశాత్తు పడిపోవడంతో వాహనాలను వెల్దండ మీదుగా మళ్లించారు. ఆయనవెంట సిబ్బంది రహమత్‌అలీ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కూలిన ఇల్లు గోడ పరామర్శించిన తహసిల్దార్

**చిట్యాల, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



మండలంలోని చల్లగరిగా గ్రామానికి చెందిన ఎండి ఖాజా పూరి గుడిసె గోడ భారీ వర్షాలతో తడిసి బుధవారం రాత్రి కూలిపోయినట్లు బాధితుడు తెలిపారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్ బాధితులని పరమాశించి, తన సోదరుడి ఇంటికి తరలించారు. ఆయన వెంట ఆర్ఐ, గ్రామస్తులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-డీఎం అండ్ హెచ్ఓ మల్లికార్జున్‌రావు**

**తరిగొప్పుల, ఆగస్టు 28 ప్రభాతవార్త :**



వానాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్ఓ కె.మల్లికార్జునరావు అన్నారు. తరిగొప్పుల మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఔట్ పేషెంట్ వ్యాధిగ్రస్తులతో మాట్లాడి వారికి అందుతున్న ఆరోగ్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్ఎల్ హెచ్‌పి, ఏఎన్ఎం, ఆశాలు అప్రమత్తంగా ఉండి సీజనల్ వ్యాధుల నివారణపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాలవల్ల అంటువ్యాధులు ప్రబలె అవకాశం ఉన్నందున అధికారులు గ్రామాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్లపై వర్షపునీరు నిలువకుండా చూడాలని, యాంటీ లావా ఆపరేషన్ ఎప్పటికప్పుడు నిర్వహించాలని, పరిశుభ్రతను పాటించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం కొత్తగా మంజూరైన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్మాణంకోసం ప్రజా ప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ, డా.ప్రశాంత్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అమరవీరులకు నివాళులర్పించిన సీపీఎం నాయకులు

**బచ్చన్నపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కదిలించిన ఉద్యమానికి విద్యుత్ అమరవీరుల పోరాటం ఊతమిచ్చిం దని సీపీఎం మండల కమిటీ సభ్యులు మినాలాపురం ఎల్లయ్య అన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని నాడు జరిగిన పోరాటంలో బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరులకు సీపీఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డిలను చంద్రబాబు ప్రభుత్వం పొట్టన పెట్టుకుందన్నారు. నేటికి 25 సంవత్సరాలు గడిచిన అమరవీరుల స్ఫూర్తి వామపక్ష ఉద్యమానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోదాసు సుధాకర్, గంగారబోయిన సమ్మయ్య, ఉప్పలగాలయ్య, రాళ్ల బండి కనకాచారి, కొమ్ము శిరీష రామగల్ల సుహాసిని, సీనియర్ నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బాలసదనం నుండి పారిపోయిన బాలికలపై కేసు నమోదు

**-టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి**

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు28,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ పట్టణంలోని బాలసదనంలో వివిధ కేసుల్లో పట్టుబడి కౌన్సిలింగ్ కోసం వచ్చిన నలుగురు బాలికలు బుధవారం రాత్రి నైట్ డ్యూటీలో ఉన్న వాచెమెన్ ను తిట్టి, రూం తాళం, మెయిన్ గేట్ తాళాలు, సెల్‌ఫోన్ లాక్కొని బాలసదనం నుండి పారిపోయారని బాలసదనం సూపరింటెండెంట్ గూడూరు ధనలక్ష్మి ఇచ్చిన పిర్యాదు మేరకు పారిపోయిన నలుగురు బాలికలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు.

**-మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు:**

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తన భర్త చికిత్స నిమిత్తం వచ్చిన నేపథ్యంలో స్థానిక నందినగర్ కాలనీకి చెందిన ఉప్పరి నవీన్ తన చెయ్యి పట్టి లాగి కోరిక తీర్చాలని అసభ్యంగా ప్రవర్తించాడని అతని నుండి విడిపించుకోవడానికి ప్రయత్నిస్తే బండరాయితో తలపై కొట్టాడని సదరు మహిళ ఇచ్చాన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి తెలిపారు.

## దేవాదుల కాలువ ధ్వంసంచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**బచ్చన్నపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :**



దేవాదుల కాల్వను అక్రమంగా ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ సబ్‌డివిజన్ 2 నీటిపారుదలశాఖ ఎఈఈ రేగట్టి వెంకట్ స్థానిక పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డి పల్లి గ్రామంలోని శివారు లో కెఆర్ ఎంపి కాల్వ ను జనగామ మండలంలో నిగోవరాజువల్లి గ్రామా నికి చెంది న కొంద రు వ్యక్తులు 2 ఎల్ కాల్వ ను 6కిలో మీటర్ల పోడవు తో జెసి బీ యంత్రం తో కేసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన రైతుల భూమి నుండి ధ్వంసం చేసి సుమారు 1.5 లక్షల మేరకు ఆస్తి నష్టం వాటిల్లిందని, వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యా దు ద్వా రా కోరారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that my client: Mr. Rajesh Boini S/o PAIDIR/o H:No 1-63, vi:Koppula M:Shayampet dist:warangal has agreed to purchase property : Existing house with open place bearing H.No. 1-7-1597 in Survey No. 1019.1022 consisting Ground and First Floor to extent of 436 Sq. yards, or 364 Sq. Mtrs., situated at Srinivasa Nagar, Balasamudram, Hanamkonda city & District, Telangana. The property is bounded as under: North H.No 1-7-1596 of M Shobha South 20ft wide road East 30ft wide road West :H.No 1-7-1565/2 of K GeethaFrom owner of the above property vide reg.doc no 24568/2022 (Wgl RO)Mr Rakesh reddy Keesara S/o Keesara Somareddy aged 45 years, Occ: Software engineer Aadhar No. 5855 8660 1356: have agreed to sell the said property for valuable consideration.If any person/persons having any objection, right, title, interest or claim against the said property, they shall notify the same to the undersigned with documentary proof within 10 days. Any objections received thereafter shall neither be entertained nor binding on my client, who will proceed with the registration of sale deed of the said property.

**Dasari Srinivas Reddy Advocate,**
**O/o.H.no.1-6-169, Behind Veera Hanuman Temple, Karimnagar**
**Ph: 9396222422**

కాటారం వార్త

# నాటి పోరాట ఫలితమే నేటి ఉచిత విద్యుత్

**-విద్యుత్ పోరాటాల సభలో**

**సిపిఎం జిల్లా కార్యదర్శి రాజేందర్**

మహముత్తారం, ఆగష్టు 28, ప్రభాతవార్త



2000సంవత్సరంలో జరిగిన విద్యుత్ పోరాటం ఫలితమే నేటి ఉచిత విద్యుత్ అమలని సిపిఎం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. విద్యుత్ సంస్థ ప్రభుత్వ రంగంలో కొనసాగడం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్ అన్నారు . విద్యుత్ అమరుల సంస్మరణ సభ మహముతారం మండలంలోని పోలంపల్లి గ్రామంలో మహముత్తారం మండల కార్యదర్శి పోలం చిన్న రాజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రపంచ బ్యాంక్ ఏజెంట్‌గా పనీ చేసిన చంద్రబాబు నాయుడు విద్యుత్ చార్జీలు పెంచి, సంస్థను ప్రయివేటు పరం చేయడానికి ప్రయత్నించిన క్రమంలో కమ్యూనిస్టులు చేసిన పోరాటాన్ని అణిచివేయడానికి బషీర్ బాగులో పోరాటంలో పాల్గొన్న ప్రజలపై పోలీసులు తుపాకీ గుండ్ల వర్షం కురిపించి గుర్రాలతో తొక్కించారు. బస్వాయు గోళాలు ప్రయోగించి నీటి ఫిరంగులతో కొట్టి లాఠీ ఛార్జి చేశారన్నారు. ఆ పోరాటంలో ముగ్గురు మరణించగా వందలాది మందికీ బుల్లెటు గాయాలయ్యాయి, కాళ్ళు ,చేతులు విరిగాయన్నారు. నాటి త్యాగాల ఫలితమే చంద్రబాబు ప్రభుత్వం కూలిపోయిందన్నారు. అప్పటి నుండీ ఉచిత విద్యుత్ అమల్లోకి వచ్చి, నాటి నుండీ నేటి వరకు ఏ ప్రభుత్వం కూడా విద్యుత్‌ను ప్రయివేటీ కరించడానికి సహాసించడం లేదన్నారు. ఏ పోరాట చరిత్ర లేని బీజేపీ వారు నేడు చరిత్రను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. విద్యుత్‌ను కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోని ప్రయివేటీకరణ పేరుతో అదానీ, అంబానీకి కట్టబెట్టే కుట్ర చేస్తుందని అన్నారు. విద్యుత్ అమరుల సాక్షి గా ప్రభుత్వ రంగాలను కాపాడు కొనుటకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలం రాజ్ కుమార్, తోట శేఖర్, పాడి రవీందర్, ఎండి గౌస్, ఎరినేని నరసయ్య, పీసుల దేవేందర్, శివ, శ్రీను, రాజశేఖర్, బీసుల నాగేష్, పార్టీ సభ్యులు సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల సందర్శన..

**-ప్రజలు రిహబిలేషన్ సెంటర్‌కు వెళ్లాలి..**

**-బోర్లగూడెం పంచాయతీ కార్యదర్శి శిరీష**

మహముత్తారం, ఆగష్టు 28, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని లోతట్టు ప్రాంతాలను పంచాయతీ కార్యదర్శి శిరీష గురువారం పంచాయతీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఇండ్లలోకి నీరు వెళ్లడం వలన, ఇల్లు శిథిలావస్థతో ఉన్న వారిని ముందస్తు జాగ్రత్తగా గ్రామ పంచాయతీలో గల రైతు వేదిక(రిహబిటేషన్ సెంటర్)కు వెళ్లాలని పంచాయతీ కార్యదర్శి శిరీష సూచనలు చేశారు. వర్షాల కారణంగా ఆర్‌ఆండ్‌బి రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో అటు నుండి ఎవరు వెళ్లవద్దని హెచ్చరిక సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. అలాగే గ్రామాల్లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అనారోగ్యాల భారిన పడే ప్రమాదం ఉందని, కావున ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. వారి వెంట గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానికులు ఉన్నారు.

## వాగుదాటే క్రమంలో మధ్యలో ఇరుక్కున్న వ్యక్తి..!

**-కాపాడిన అడవిముత్తారం పోలీసులు**

**-పెద్దవాగు వద్ద చోటుచేసుకున్న ఘటన**

మహముత్తారం, ఆగష్టు 28, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలంలో వాగు దాటే క్రమంలో ఓ వ్యక్తి మధ్యలో ఇరుక్కుని ఉండగా స్థానిక పోలీసులు సురక్షితంగా బయటకు తీసిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాల మేరకు..మహముత్తారన మండలం కనుకునూర్ గ్రామానికి చెందిన చెన్నూరి రమేష్ కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రమేష్ వాగు దాటేందుకు సాహసం చేశాడు. ఈక్రమంలో ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్దవాగు దాటుతున్న క్రమంలో వాగు మధ్యలో ఇరుక్కు పోయాడు. సమాచారం అందుకున్న అడవిముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్ ప్రవహిస్తున్న వాగు వద్దకు సిబ్బందితో వెళ్లి వాగు మధ్యలో ఇరుక్కున్న రమేష్‌ను బయటకు తీశారు. దీంతో రమేష్ ప్రాణాలతో సహ బయటపడ్డాడు. వెంటనే స్పందించి ఎలాంటి ప్రాణాపాయం లేకుండా బయటకు తీసిన ఎస్సై మహేందర్ కుమార్‌తో పాటు స్థానిక పోలీసులను మహముత్తారం మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## అనారోగ్యంతో బాలిక మృతి..

మహదేవపూర్, ఆగష్టు 28, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామానికి చెందిన మారవేయిన మధూకర్ కూతురు చిన్నారి నాలుగు నెలల పాప అనన్యశ్రీ అనారోగ్యంతో గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 100పడకల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. బాలిక తండ్రి మధూకర్ మారవేయిన మధూకర్ ఫిర్యాదు మేరకు మహదేవపూర్ ఎస్సై టి.సాయి శశాంక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కాటారంలో విహెచ్‌పిఎస్ ఆవిర్భావ వేడుకలు

కాటారం,ఆగస్టు 28, ప్రభాతవార్త




విఎచ్‌పియస్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా కాటారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘమైన విహెచ్‌పిఎస్‌ను ఆవిర్భవించి 18 సంవత్సరాలు కావస్తున్న తరుణంలో వికలాంగుల హక్కుల కోసం వారికి సమాజంలో జరుగుతున్న అసమానతల కోసం ఎమ్మార్పీఎస్ వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసి వికలాంగులకు గుర్తింపు తీసుకురావడం అంటే ఎంతో గొప్ప విశేషమని, దీనికి కారణమైన మందకృష్ణ మాదిగ వికలాంగుల కోసం నిరంతరం పోరాటం చేయడం ద్వారానే వారికి సమాజంలో విలువైన జీవనం కొనసాగుతుందన్నారు. మందకృష్ణ మాదిగ చొరవతోనే ఎన్నో విజయాలు సాధించిన వికలాంగులు సమాజం మందకృష్ణ మాదిగకే ఈ గౌరవం దక్కుతుందని వికలాంగులు కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ, వికలాంగుల మండల అధ్యక్షులు గోగు రవీందర్, టౌన్ ప్రెసిడెంట్ అశోక్, దేవరాంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్, ఎమ్మార్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీధర్, ఎమ్మార్పిఎస్ నాయకులు కొలుగురి సంతోష్, మంతెన మొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు బానిసవ్వొద్దు

**-మహదేవపూర్ సిఐ ఎన్.వెంకటేశ్వర్లు**

**-గంజాయి వినియోగదారులకు కౌన్సిలింగ్**

మహదేవపూర్, ఆగష్టు 28, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో గంజాయి వినియోగదారులకు మహదేవపూర్ సిఐ ఎన్.వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..యువత మాదకద్రవ్యాల భారిన పడి వారి జీవితాన్ని అబాసుపాలు చేసుకోవద్దని అన్నారు. తల్లిదండ్రుల కలలను నేరవేర్చేందుకు యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. వారి కలలను సాకారం చేసేలా యువత ఇలాంటి వ్యసనాల భారి నుండి బయట పడాలని సూచించారు. మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్, ఉన్నారు.




## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు

మహముత్తారం, ఆగష్టు 28, ప్రభాతవార్త



మహముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామపంచాయతీ నందు నిన్న కురిసిన భారీ వర్షానికి నీట మునిగిన లోలెవెల్ ఏరియాలను ఎంపీడీవో ఎం.శ్రీనివాసరావు, తహసిల్దార్ డి.శ్రీనివాస్, దేవాదుల ప్రాజెక్టు ఏఈఈ రమాకాంత్‌లు పరిశీలించారు. అనంతరం ఉన్నతాధికారులకు నివేదికలు అందిచనునట్లు తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిఈ రవీందర్, ఐబి ఏఈ యాకయ్య, ట్రైనీ ఎస్సై మహేష్ బాబు, గ్రామ పంచాయతి కార్యదర్శి శిరీష సందర్శించి తగు సూచనలు, సలహాలు చేశారు.

## క్రమక్రమంగా పెరుగుతున్న గోదావరి


**-ఎగువ ప్రాంతాల నుండి భారీగా వస్తున్న వరద**

**-నిండుకుండలా త్రివేణి సంగమం..**

**-పశువుల, గొర్ల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని సూచన**

కాళేశ్వరం, ఆగష్టు 28, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలతో కాళేశ్వరంలోని త్రివేణి సంగమం నిండుకుండల ప్రవహిస్తుంది. ఎగువన శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయడంతో వర్షపు నీటితో వాగులు, వంకలు ఉప్పొంగి వరద నీరు భారీగా వచ్చి చేరుతుంది. ఈ క్రమంలో కాళేశ్వరం వద్ద గోదావరి మొదటి ప్రమాద హెచ్చరికకు దగ్గరగా ప్రవహిస్తుంది. కావున దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల, గొర్ల కాపరులు మత్స్యకారులు రైతులు ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయకూడదని అన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను రైతులను నీటిపారుదల శాఖ, పోలీస్, రెవెన్యూ అధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ ప్రజలను అప్రమత్తంగా ఉండేలా పలు సూచనలు చేస్తున్నారు.



# యూరియా సరఫరాపై బహిరంగ చర్చకు సిద్ధమా

ఖానాపురం, ఆగస్టు 28, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులకు యూరియాను సమయానికి అందించకపోవడమే కాక తప్పుడు లెక్కలతో రైతులను మోసం చేస్తున్నారని దమ్ముంటే బహిరంగ చర్చకు సిద్దమేనా అని నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్ సవాలు విసిరారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూరియా సరఫరాపై కాంగ్రెస్ నాయకులు పొంతన లేని మాటలు మాట్లాడకుండా కాలయాపన చేస్తూ రైతులకు యూరియా అందించక పోవడంతో పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో తిరగకుండా తరిమికొట్టే రోజులు అతి తొందరలోనే ఉన్నాయని అన్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో నేటి వరకు 33361 బస్తాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు అందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో నేటి వరకు 29304 బస్తాలు మాత్రమే అందించారని, కాంగ్రెస్ పార్టీ లీడర్లు మాత్రం ప్రెస్‌మీట్లు పెట్టి అబద్దపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి దేశంలోనే యూరియా కొరత ఉందని పత్రికా ముఖంగా తెలియజేస్తే స్థానిక ఎమ్మెల్యే మాత్రం పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపిల ఒత్తిడికి తలొగ్గిన బిజెపి ప్రభుత్వం యూరియాని రాష్ట్రానికి



కేటాయించిందని అబద్దపు స్టేట్‌మెంట్లు ఇస్తున్నారని అన్నారు. అధికారులను సంప్రదిస్తే ఇంకా 50 శాతం యూరియా అవసరం ఉందని తెలియజేస్తూ నానో యూరియాను వాడాలని రైతులకు చెప్పుతుండటంతో రైతులు గందరగోళానికి గురికావాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. యూరియా సరఫరాపై కాంగ్రెస్ నాయకులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా రైతులందరికి యూరియాను అందించాలని కోరారు. అబద్దపు ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్ లీడర్లు ఎక్కడికి పిలిచినా కూడా యూరియా సరఫరాపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు చర్చకు సిద్దమేని అన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త

పట్టణాలకు దీటుగా గ్రామాలను అభివృద్ధివైపు నడిపించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నూతనంగా చేపట్టబోయే నెక్కొండ నుండి పత్తిపాక సాయి రెడ్డి పల్లి, పత్తిపాక గ్రామపంచాయతీకి సంబంధించిన అంతర్గత రోడ్ల పనులని జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, పి ఆర్ ఈ ఈ ఇజ్జగిరి, తహసిల్దార్ రాజకుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఇంజనీర్లతో కలిసి పరిశీలించిన ప్రణాళికలు రూపొందించి పనులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అంతర్గత రోడ్డుతో నెక్కొండ పత్తిపాక సాయి రెడ్డి పల్లి పరిసర తండాలకు మెరుగైన రోడ్డు సౌకర్యం కలుగుతుందన్నారు. దీంతో దూరభారం తగ్గి మండల కేంద్రానికి తక్కువ సమయంలో రాకపోకలు సాగే పరిస్థితి నెలకొంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,



నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, మండల అధ్యక్షులు బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ పెసిడెంట్లు మాదటి శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్, పట్టణ అధ్యక్షులు ఈ దునూరి సాయికృష్ణ, ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు, పోలిశెట్టి బాను, కార్యదర్శులు అనుముల శ్రీధర్ రెడ్డి కర్ర చెన్న రెడ్డి చల్లా శ్రీపాల్ రెడ్డి నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్ మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి బొమ్మెరాబోయిన రమేష్ సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి బూర్గు నరేష్ సుధాకర్ పత్తిపాక గ్రామ పార్టీ అధ్యక్షులు ఉషిల్లపాటి రాజు బోడ శ్రీకాంత్ బొల్లెబోయిన సురేష్ గోపినాయక్ పసునూరి లక్ష్మినారాయణ దొమ్మటి నారాయణ లావుద్యా రమేష్ సామ్య బానోత్ శ్రీకాంత్ బోడ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

## ప్రజలకు ఉచితంగా ఇస్తున్న విద్యుత్ బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమరుల ప్రాణత్యాగం ఫలితమే

## సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు

నర్సంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త

విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు ఈసంపెల్లి బాబు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బషీర్బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల 25వ వర్ధంతి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ పోరాట మృతవీరులు విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ ల




చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలోతెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ విద్యుత్ రంగాన్ని ప్రపంచ బ్యాంకు షరతుల్లో భాగంగా విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తూ రైతాంగం పై, ప్రజలపై మోపుతున్న విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఉత్పృతమైన ఉద్యమాలు జరిగాయన్నారు. ప్రైవేటీకరణ ఆపివేయాలని, ప్రజలపై విద్యుత్ బారాలు వద్దే వద్దు అంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాల్లో ప్రజాగ్రహాన్ని చవిచూసిన ఉద్యమం విద్యుత్ పోరాటం అన్నారు. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 100 రోజులపాటు ఈ విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమం 9 వామపక్ష,కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో జరిగిందని అన్నారు. ప్రతి గడపకు ఈ ఉద్యమం వెళ్లిందని విద్యుత్ ప్రవేతీకరణ జరిగితే పేదలకు, రైతాంగానికి తీవ్రమైన నష్టమని గ్రహించిన ప్రజలందరూ పల్లె పల్లె నుండి ఈ ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యారని ఈ సందర్భంగా నిర్వహించిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి , పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్, ౖ అన్వర్, పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్, ఎండీ ఫరీదా వజ్జంతి విజయ ఉదయగిరి నాగమణి బిట్ర స్వప్న, జగన్నాథం కార్తీక్, లక్షి ్మ, యాక లక్షి ్మ వీరన్న ఎల్లయ్య, రూపా, తదితరులు పాల్గొన్నారు.

# డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితా విడుదల ఎంపీడీవో రవి

నల్లబెల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం ఎంపీడీవో కార్యాలయంలోని ఎంపీడీవో రవి డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితాను వార్డుల వారిగా విడుదల చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయం ముందు ఓటర్లకు సంబంధించిన జాబితాను ప్రకటించడంతోపాటు ఏర్పాటు చేశారు అనంతరం ఎంపీడీవో రవి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారము గురువారం నుండి మొదలు ఈనెల 30వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించబడతాయని ఈ నేపథ్యంలో ఆగస్టు 30 రోజున మండల పరిషత్ కార్యాలయం నందు అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఫోటో ఓటర్ల జాబితాను వార్డుల వారిగా వచ్చే నెల 2 వ తేదీ రోజున తుది జాబితా ప్రకటించబడుతుందన్నారు. నల్లబెల్లి మండలంలోని 29 గ్రామపంచాయతీలకు 252 వార్డులు. పోలింగ్ స్టేషన్లో ఉన్నాయన్నారు. మండలంలోని మొత్తం 31664 ఓట్లు ఉన్నట్టు నేడు ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపర్డెంట్ ఎంపీ అబీద్ అలీ. సీనియర్ అసిస్టెంట్ శారదామని జూనియర్ అసిస్టెంట్ శైలజ పరంజ్యోతి టైపిస్ట్ గంగాధర్ ఈ పంచాయతీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

నల్లబెల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త

నారక్క పేట బిఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు లడే రాజు, లడే



చిరంజీవి తల్లి లడే కాలమ్మ నిన్న రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా గురువారం వారి భౌతిక దేహానికి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు తిప్పరపు రాంబాబు మాజీ సర్పంచులు మోర్తాల రామారావు,వక్కల చంద్ర మోళి, మాజీ వార్డు మెంబర్ అల్లపురపు బాబు రావు,యూత్ ప్రధాన కార్యదర్శి తిప్పరపు ప్రభాకర్, పేరమండ్ల సురేష్, తిప్పరపు దయాకర్, గ్రామ పార్టీ నాయకులు అజ్మీరా మోహన్, ఎంబడి సదయ్య, మోర్తాల వీరన్నలతో పాటు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, మండల, గ్రామ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దుగ్గొండి, ఆగస్టు 28, ప్రభాతవార్త



భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ సాయిరమణ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రజలుకు వారి గ్రామంలో వర్షాల కారణంగా వ్యవసాయ పనులకు గాని, చేపలు పట్టుటకు గానీ, పశువులను తీసుకొని గాని ఎవరూ పొంగిపొర్లే వాగులను దాటవద్దన్నారు. విద్యుత్ స్తంభాలను తాకవద్దని, విద్యుత్ పరికరాలను ముట్టుకోవదన్నారు. పాత ఇండ్లలో, కూలిపోయే ఇండ్లలో వారిని కాళి చేసి సురక్షి త ప్రాంతాలకు వెళ్లాలని, గ్రామ ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో ములుగు జిల్లా మూడవ స్థానం.

రాష్ట్ర ప్రభుత్వ నుండి ప్రశంసా పత్రం.

ఇల్లులేని పేదలకి నెరవేరుతున్న సొంతింటి కల.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ హామీని ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తోంది. అర్హులైన పేదలందరికీ విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్ల పథకాల ఫలాలు అందుతున్నాయి. మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహించిన ములుగు జిల్లాలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ చొరవతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పక్కా ప్రణాళికతో ఇంటి నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేస్తున్నారు. నిరుపేదలకు సొంత ఇళ్లను అందించే లక్ష్యంతో అమలు చేస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లాలో వేగవంతం గా జరిగేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చెప్పనలవికాదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మొదటి విడత,రెండవ విడతలో42 శాతం గ్రౌండింగ్ పూర్తి అయినందున ఈ ఆగష్టు నెలలో రాష్ట్ర స్థాయిలో ములుగు జిల్లాకు మూడవ స్థానం దక్కిన నేపథ్యంలో ప్రభుత్వం నుండి వచ్చిన ప్రశంసాపత్రం, ల్యాప్ టాప్



ని గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ రెవిన్యూ, సి.హెచ్. మహేందర్ జి తో కలిసి పీడీ హౌసింగ్ యస్.సూర్య నారాయణకి అంద చేశారు. జిల్లాకి మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి ములుగు జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలబెట్టెందుకు ప్రజా ప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓ లు, ఎం.పి.వో.లు, పంచాయతీ అధికారులు మరింతగా కృషి చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు నిర్మాణాల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల ను ఎప్పటికప్పుడు సందర్శించి లబ్ధిదారులతో నిరంతరం మాట్లాడుతూ ఇసుక, కంకర తదితర సామాగ్రి నిర్ణిత ధరలకు అందేలా పర్యవేక్షణ చేస్తూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మరింత వేగం పెంచాలని సూచించారు.

# మీసేవ సెంటర్ల ఆకస్మిక తనిఖీ

మల్లంపల్లి మండల కేంద్రంలో నూతన ఆధార్ సేవ కేంద్రం ఏర్పాటు.

ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్.

నిర్ణీత రుసుము కంటే ఎక్కువ వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక.

మీసేవ ఆపరేటర్లు ప్రజలకు ఎప్పుడూ ఉండాలి.




**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** మీసేవ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చాప్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, తహశీల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండ వలెనని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మీసేవ ఆపరేటర్లను ఆదేశించారు. మల్లంపల్లి మండల కేంద్రంలోని మీసేవ కేంద్రాలను ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు ఇప్పుడు అందుబాటులో ఉండి ఈఎస్డి నియమనిబంధనల ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నిర్వహించాలని సూచించారు.ఆపరేటర్లు ఎల్లప్పుడూ అందు బాటులో ఉండి అన్ని రకాల మీసేవ, భూభారతి, ఇతర అంతర్జాల సేవలను ప్రజలకు అందించాలని సూచించారు.మల్లంపల్లి మండల ప్రజలు ఆధార్ సేవల గురించి ఇబ్బందులు పడుతున్న విషయం గుర్తించి కొత్త ఆధార్ సెంటర్ ని మల్లంపల్లి మండల కేంద్రంలో అతి త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.కళ్యాణ లక్ష్మి, జనన మరణ ధ్రువీకరణ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు.మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను అందించాలని ఆదేశించారు. నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా ఆ మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్,మీ సేవ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# యూరియా ప్రతి రైతుకు అందజేస్తాం

ఎవరు ఆందోళన చెందవద్దన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా వ్యాప్తంగా యూరియా కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్న ఘటనపై జిల్లా కలెక్టర్ అత్యంత వేగంగా స్పందించారు. జిల్లాలో యూరియా కొరత లేకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులను గతంలో ఆదేశించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ క్రమంలో ములుగు జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తో కలిసి యూరియా నిలువ రికార్డులను పరిశీలించారు. 200 మంది రైతులు బుధవారం యూరియా కొరకు పేర్లను నమోదు చేసుకోగా వారికి గురువారం యూరియా బస్తాలను అందజేశారు. యూరియా కోసం గురువారం పేర్లు నమోదు చేసుకున్న రైతులకు సాయంత్రం వరకు యూరియా బస్తాలను అందజేయడం జరుగు తుందని తెలిపారు. జిల్లాలోని రైతులందరికీ పూర్తిస్థాయిలో యూరియా బస్తాలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సోషల్



మీడియా వేదికగా ప్రచారం జరిగేఅపోహలను నమ్మి రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ తెలిపారు.గురువారం వర్షం తగ్గుముఖం పట్టడం వల్ల ఒకేసారి రైతులందరూ కార్యాలయానికి చేరుకున్నారని, యూరియా బస్తాలు దొరికే పరిస్థితి లేదంటూ కొందరి తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. రానున్న రోజులలో జిల్లాలోని రైతులందరికీ సరిపడ యూరియా బస్తాలను నిలువ చేస్తామని, దీనికి ప్రతి ఒక్క రైతు సహకరించాలని కోరారు.


# భారీ వర్షాలు - జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

జిల్లా ఎస్పీ శబరీష్ పి ఐపిఎస్.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు ప్రజలు,గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉన్న ప్రజలు,జంపన్న వాగు పరివాహక ప్రాంతాలలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ శబరిష్ సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో ఈ హెచ్చరిక చేస్తున్నామని అన్నారు.ప్రజలు వరద నీటి ప్రవాహంలో ఉన్న వంతెనలు, కల్వర్టులు,రహదారులపై నుంచి దాటరాదన్నారు. శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండకూడదని,తడిగా ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు తాకరాదన్నారు. గ్రామాల్లో చేపల వేటకు ఎవ్వరూ వెళ్లవదని హెచ్చరించారు. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని, వరద ప్రవాహాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ముంపు ప్రాంతాల్లో తక్షణ సహాయ చర్యల కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలు, ఎస్ డి ఆర్ ఎఫ్ ను ఏర్పాటు చేసామన్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా ప్రజలు పోలీస్ సహాయం పొందేందుకు డయల్ 100 ను వినియోగించుకోవాలని ఎస్పీ తెలిపారు. ములుగు మీదుగా ఏటూరు నాగారం వెంకటాపురం, వాజేడు, మంగపేట మండలాలు వెళ్లే ప్రయాణికులు, బోగోత జలపాతం విక్షించే పర్యాటకులు కూడా వర్షాలు తగ్గే వరకు తమ ప్రయాణాలను తాత్కాలికంగా వాయిదా వేసుకోగలరని సూచించారు. ముంపు ప్రాంతంలో ఉన్న ప్రాజెక్ట్ నగర్ లోని 10 కుటుంబా లను పునరావాస కేంద్రంకి తరలించడం జరిగిందని, ఎస్పీ పరామర్శించి వారిని పరా ఎర్శించి పండ్లు అందజేశారు.రాత్రి బందోబస్తులో ఉన్నటువంటి సిబ్బందిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ వారికి తగిన సూచనలు చేసి జిల్లా పోలీస్ యంత్రాంగన్ని అప్రమత్తం చేశారు.



# ములుగు వార్త



# యూరియా అందించాలని కోరుతూ రైతులకు మద్దతుగా టిఆర్ఎస్ ధర్నా

రైతుల బాధలను గాలికి వదిలేసిన సర్కార్

రైతుల కష్టాలు కన్నీళ్లు తీర్చేది ఎవరు

ములుగు మండల అధ్యక్షుడు శానికొమ్ము రమేష్ రెడ్డి



**ములుగు, ఆగస్టు 28, ప్రభాతవార్త ;** రైతులకు సరిపడా యూరియా అందించాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా కేంద్రంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియా అందించాలని, రైతులు ఇబ్బంది పడుతున్నా కూడా ప్రభుత్వం పట్టించు కోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని దీనికి ప్రధాన కారణం సమ్మర్ లో వచ్చే యూరియా రాష్ట్ర ప్రభుత్వం సప్లై చేసుకోకపోగా ఇప్పుడు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఆయన ఆరోపించారు. రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని గ్రామాల్లో నిలదీయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందు నాయక్, వేములపల్లి బిక్షపతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమోళి, దాసరి రమేష్, గరిగే రఘు, ఉయ్యాల భద్రయ్య, పావురాల బిక్షపతి, దూడబోయిన శ్రీనివాస్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ పండుగ ఉత్సవాల్లో కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



బంజారాల సంస్కృతి సాంప్రదాయాలు చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనదితీజ్ పండుగ.ములుగు జిల్లా కేంద్రంలో గురువారం అత్యంత ఘనంగా బంజారాలు నిర్వహించిన తీజ్ పండుగ ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్,అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బంజారా సమాజం ఆచార సంప్రదాయాలు ఎంతో గొప్పవని,వాటిని తరతరాలగా కాపాడుకుంటూ నేటి తరానికి అందించడం అభినందనీయమన్నారు.తీజ్ పండుగ లాంటి వేడుకలు కేవలం మతపరమైనవి కాకుండా, సామాజిక ఐక్యతకు, సాంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకలని అన్నారు. ఈ ఉత్సవాల ద్వారా సమాజంలో ఆనందం, ఐక్యత పెరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి,బంజారా సమాజ ప్రముఖులు గోవింద నాయక్,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి

లోతట్టుప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అన్ని ఏర్పాట్లు చేయాలి

నీటి ప్రవాహానికి కొట్టుక పోయిన బ్రిడ్జిల వద్ద రవాణా కోసం తాత్కాలిక మరమత్తులు చేయాలి.

గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఇంటెన్సివ్ జ్వర సర్వేలు నిర్వహించాలి.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉంచుకోవాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** గత మూడు రోజులుగా గోవిందరావుపేట మండలంలో, భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వర్షాలు, వరదలు తగ్గేవరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, లోతట్టు గ్రామప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం గోవిందరావు పేట మండలం ప్రాజెక్టు నగర్ గ్రామం ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. అనంతరం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం జాతీయ రహదారి 163 జలగలంచ వద్ద వరద ప్రవాహాన్ని, మొండియాల తోగు వద్ద రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహానికి దెబ్బతిన్న జాతీయ రహదారి 163 ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ములుగు జిల్లాలో గోదావరినది వరదతో అదేవిధంగా జంపన్నవాగు వరదప్రవాహంతో, పరిసర ప్రాంతాలకు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని, వాగులు, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని, గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని, రెవెన్యూ, పోలీస్, నీటి పారుదలశాఖ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రధాన జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, గ్రామీణ రహదారులన్నీ క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని ఆర్ అండ్ బి మరియు పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. వాహన రాకపోకలకు ఆటంకం కలుగకుండా, రహదారుల భద్రత, మరమ్మత్తుల తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్లలో గుంతలు ఉన్న చోట తాత్కాలిక మరమ్మత్తులు 48 గంటల్లోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువు కట్టలు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని, నీరు సవ్యంగా కిందికి పారేలా మార్గాలు కల్పించాలని సూచించారు. జిల్లాలోని చెరువులు, వాగులు భారీ వర్షాల కారణంగా పొంగిపొర్లే పరిస్థితి నెలకొంది, ప్రతి చెరువు కట్టవద్ద ఇంజనీర్లు, క్షేత్ర అధికారులు తనిఖీ చేయాలి చేయాలని, చెరువుల సమీప గ్రామాలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలి. చెరువుల కట్టలు, వాగులవద్ద ఇంజనీర్లు తనిఖీలు నిర్వహించి భద్రత చర్యలు చేపట్టాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఇంటింటికీ తిరిగి ఇంటెన్సివ్ జ్వర సర్వేలు నిర్వహించి, సత్వర చికిత్స అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని ముఖ్యమైన మందులు అందు బాటులో ఉండేలాచూసు కోవాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు నిశితంగా పర్యవేక్షణలో ఉండాలని వైద్యాధి కారులను కలెక్టర్ ఆదేశించారు. ఏఎన్ ఎంలు లు, ఆశా వర్కర్లు రోజు వారీగా తండాలను సందర్శించి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితుల నివేదికలను సమర్పించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ఎటువంటి ప్రమాద పరిస్థితిని ఎదుర్కో కుండా ముందస్తు వైద్య చర్యలు చేపట్టాలని ప్రతి కేసును నిశితంగా పర్యవేక్షించి, తల్లీబిడ్డల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్యాధి కారులను అన్నారు. గ్రామ పంచాయతీ ప్రాంతా లలో వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటి కప్పుడు తొలగించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దోమల పెరుగుదలను అరి కట్టేందుకు ఆయిల్ బాల్స్ వదలడం, దోమల మందు పిచికారి నిర్వహించడం తప్పనిసరి అని ఆదే శించారు. అన్ని లోతట్టు ప్రాంతాలు, మురుగు కాలువలు వెంటనే శుభ్రం చేయాలని తెలిపారు. వాహకాల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడానికి పారిశుద్ధ్య చర్యలను బలోపేతం చేయాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతా లలో ముఖ్యమైన రహదారులు, జంక్షన్లలో గుంతలను వెంటనే పూడ్చే చర్యలు చేపట్టాలి. త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని ఆర్ డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్య క్రమంలో జాతీయ రహదారుల ఇంజనీరింగ్ విభాగం డి ఈ కుమార స్వామి, తహసిల్దార్ సృజన కుమార్, ఎంపీడీవో మమత, సురేష్ బాబు, సుమనవాణి, ఎంపి ఓ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల సమస్యలపై అఖిలపక్షం ఆందోళన

రోడ్ల సమస్యలపై అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళనలకు సిద్ధం

30వ తేదిన ఎమ్మెల్యేతో చర్చలు



**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** వెంకటాపురం మండలంలో అధ్వానంగా ఉన్న రోడ్ల సమస్యలపై ఆందోళన పోరాటాలకు సన్నద్ధంగా ఉండాలని అఖిలపక్షం సమావేశం తీర్మానించింది గురువారం నాడు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వేల్పూరి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ రోడ్ల సమస్యపై ఎమ్మెల్యేతో పాటు జిల్లా మంత్రి సీతక్కతో పలుదపాలు చర్చలు జరిపామని ప్రజల ఎదుర్కొంటున్న రోడ్లు, బస్సు సౌకర్యాలపై ఉన్నత అధికారుల దృష్టికి పలుసార్లు తమ పార్టీ నాయకత్వం తీసుకువెళ్లిందని, అఖిలపక్షంతో తాము కూడా సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈనెల 30న ఎమ్మెల్యే తో అఖిలపక్ష నాయకులతో చర్చలు జరిపిస్తామని హామీ ఇవ్వడం జరిగిందితీళీళీ మండల అధ్యక్షులు గంపా రాంబాబు మాట్లాడుతూ అఖిలపక్ష ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో పాటు జిల్లా ఉన్నతాధికారులను కలిసి మెమొరాండాలు అందజేయాలని తదుపరి ప్రభుత్వం స్పందించేదాన్ని బట్టి రోడ్ల సమస్యలపై కార్యచరణ చేపట్టాలని అన్నారుగిదీళి మండల అధ్యక్షుడు తాళ్లూరి లక్ష్మణరావు మాట్లాడుతూ రోడ్ల సమస్యపై ఇప్పటికే ఆందోళన పోరాటాలు చేయడం ఆలస్యమైందని మండల ప్రజలకు ప్రధాన సమస్యగా ఉన్న ఈ సమస్యపై త్వరగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని దానికి తమ పార్టీసిద్ధంగా ఉంటుందని అన్నారు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ రోడ్ల సమస్యపై నిరసనలు, ధర్నాలు, రాస్తారోకులు, మండల బంద్ కు మండలంలోని ప్రజలందరూ సహకారంతో విజయవంతమైనని భవిష్యత్తులో అన్ని రాజకీయ పార్టీలు కలుపుకొని రోడ్ల సమస్యపై పరిష్కారానికై ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని హాజరైన రాజకీయ పార్టీల నాయకులందరూ తమ అభిప్రాయం వెల్లడించారని 30వ తేదిన ఎమ్మెల్యేతో అఖిలపక్షం నాయకులు చర్చించి కార్యాచరణ ఉంటుందని రోడ్ల సమస్యల పరిష్కారానికి పోరాటంలో కలిసివచ్చే ప్రజా సంఘాలను కలుపుకొని పోతామని ఈ పోరాటాలకు ఆందోళనకు మండల ప్రజానీకం అందరూ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గార్లపాటి రవి, తీళీళీ నాయకులు దర్రా దామోదర్ ముదుంబ శీను, తెలుగుదేశం సీనియర్ నాయకులు ఆత్మకూరు పట్టాభి, సిపిఎం నాయకులు కుమ్మరి శీను, కట్ల నరసింహ చారి, చిట్టెం ఆదినారాయణ, కొగిల మాణిక్యం, మార్కెట్ కమిటీ సభ్యులు యాలం సాయి పాల్గొన్నారు

## గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను భర్తీ చేయాలి

పదోన్నతులు కల్పించాలి ఆశ్రమ పాఠశాలకు నూతన భవనాలు నిర్మించాలి

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కి వినతి పత్రం అందజేసి టిఎస్ యుటిఎఫ్ బృందం



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 28:** తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ లో ఉపాధ్యాయ పోస్టులు చాలా కాలంగా ఖాళీగఉన్నాయనీ ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతి ఇవ్వాలని, పండిట్ పీఈటి పోస్టులు అప్ గ్రేడ్ చేసి ప్రదోన్నతి కల్పించాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలకు నూతన పోస్టులు మంజూరు చేయాలని, శిథిలావస్థకు చేరిన ఆశ్రమ పాఠశాల భవనాల స్థానంలో కొత్త భవనాలు మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కి టీఎస్ యుటిఎఫ్ బృందం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగామంత్రి మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మా రావు ములుగు జిల్లా కార్యదర్శి కొండ చెంచయ్య పాల్గొన్నారు




## సిపిఎం ఆధ్వర్యంలో నేటి ధర్నా వాయిదా

పాస్టాగ్ పైఫారెస్ట్ ఉన్నతాధికారులతో చర్చలు సఫలం

జిల్లా ప్రజలకు మినహాయింపు



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్ట్ 28:** సిపిఎం ఆధ్వర్యంలో అటవీ శాఖ ఫాస్టాగ్ ఏర్పాట్లపై నేడు ప్రజా సంఘాలు వాహనదారులతో ఏటూర్ నాగారం అటవీ శాఖ చెక్ పోస్ట్ వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్నాను వాయిదా వేస్తున్నట్లు సిపిఎం నాయకులు తెలియజేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి దావూద్ మాట్లాడుతూ గత నెల రోజులుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వాహనదారులపై అటవీ శాఖ అధికారులుఫాస్టాగ్ పేరుతోఏటూరు నాగారం. పసర లో చెక్ పోస్టులు (టోల్గేట్) లు ఏర్పాటుచేసి డబ్బులు వసూలు చేయడంపై, స్థానికులకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా పోరాటాలు నిర్వహించినప్పటికీ ,ఫారెస్ట్ అధికారులు స్పందించకపోవడంతో ఈనెల 29 న ఏటూరు నాగారం లో అటవీ శాఖ చెక్ పోస్ట్ (ఫ్యాస్టాగ్) వద్ద జిల్లా వ్యాప్తంగా ప్రజాసంఘాలు మరియు బాధిత వాహనదారులతో పెద్ద ఎత్తున ధర్నా, ర్యాలీ తలపెట్టడంతో, స్పందించినఫారెస్ట్ ఉన్నతాధికారులు సిపిఎం జిల్లా బృందంతో చర్చలు జరపడానికి ఆహ్వానించడంతో, చర్చల సందర్భంగా ఫారెస్ట్ డీఎఫ్ఓ, ఎఫ్డిఓ ,రేంజర్ సమక్షంలో అనేక ప్రతిపాదనలు వారి దృష్టికి తీసుకొని రాగా ఫారెస్ట్ అధికారులు ఏ ప్రాంతంలోనైతే చెక్ పోస్ట్ ఏర్పాటు చేశాము ఆ ప్రాంతం వాళ్ళ వారికే మినహాయింపు ఉండేలా చూస్తామని అనడంతో , జిల్లావ్యాప్తంగా అన్ని వాహనాలకు వర్తింప చేయాలని. అది ఒక ప్రైవేట్ వాహనాలకే కాకుండా టీజి ఆర్టీసీ బస్సులకు కూడా మినహాయించాలని. అది లోకల్ అని నిరూపించుకోవడానికి ఆన్లైన్ ద్వారా ఒక అప్లికేషన్ ప్రింట్ చేసి ఆన్లైన్ అప్లికేషన్ ఫారెస్ట్ అధికారులకు పంపాలని అప్పటి వరకు (నేటి నుండి) పక్కనుండి పంపడం కానీ లేదంటే ప్రతి వాహనానికి చెక్ చేసి లోకల్ ములుగు జిల్లా వ్యాప్త వాహనాలు మినహాయించి మ్యానువల్ ద్వారా ఫ్యాస్టాక్ వసూలు చేస్తామని ఫారెస్ట్ ఉన్నతాధికారులు హామీ ఇచ్చారని ఆయన అన్నారు. అటవీ శాఖ అధికారులు ప్రతిపాదనలు అన్నియు సానుకూలంగా స్పందించినందుకు సిపిఎం జిల్లా పార్టీ తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ. తుమ్మల వెంకటరెడ్డి, పోదిల్ల చిట్టిబాబు. సోమ మల్లారెడ్డి. గొంది రాజేష్. లు పాల్గొన్నారు

## మట్టి గణపతి ప్రతిమలు ఉచితంగా పంపిణీ

వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:



గణపతి నవరాత్రుల సందర్భంగా వెంకటాపురం వేప చెట్టు సెంటర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలు మరియు వ్రత కల్ప పుస్తకాలు పత్రీలు ఉచితంగా పంపిణీ చేశారు 12 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమం చేస్తున్నామని మట్టి గణపతి ప్రతిష్టించి పర్యావరణాన్ని రక్షించాలని నేటి వనరులను తీవ్రంగా కాలుష్యం చేస్తుండగా వాటి రసాయ నాలు జలజీవులను నాశనం చేస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారని ఈ నేపథ్యంలో మట్టి గణపతిని ప్రతిష్టించడం ద్వారా నీటి వనరులు కాపాడమే కాకుండా పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు గణపతి విగ్రహాలను సహజ మట్టితో తయారుచేసి పండుగ అనంతరం గృహంలో గాని తోటలో గాని నిమజ్జనం చేయవచ్చని యూత్ కమిటీ తెలిపారు ఇలా చేయడం ద్వారా ప్రకృతి సమతుల్యం నిలబెట్టవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో నరసింహారావు కిరణ్ రాజేష్ ప్రేమ్ సంతోష్ వేల్పూరి రాజేష్ వేల్పూరి రవి పాల్గొన్నారు

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన సదస్సు

ప్రభాతవార్త విద్యా విభాగం హన్మకొండ టౌన్

స్థానిక యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల హన్మకొండలో బుధవారం నాడు నేత్ర, అవయవ శరీరదానాలపై అవగాహన సదస్సు నిర్వ హించడం జరిగింది. కళాశాల ప్రొ. జితేందర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, మనకు ఉపయోగపడే అవయవాలు మట్టిలో వృధా పోనీయకుండా చైతన్య వంతులైన తెలంగాణ రాష్ట్ర అవయవ దాతల కుటుంబాలు, భారతదేశంలోని అన్ని రాష్ట్రాల దాతలకంటే ఎక్కువ సంఖ్యలో అవయవాలు దానం చేయడం మూలంగా,అవయవ దానంలో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానం సాధించడం మనందరికి గర్వకారణమని తెలిపారు.ఇదే స్పూర్తితో యువతముందుకొచ్చి అవయవ దానంలో వచ్చే సంవత్సరం కూడా రాష్ట్రం ప్రథమ స్థానం సాధించడానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.సదాశయ ఫౌండేషన్ గత 17 సంవత్సరాల కృషి ఫలితంగా 1530 మంది మరణానంతరం నేత్రదానం చేసినారని,152 మంది పార్థీవ దేహాలను దానం చేసి వైద్య విద్యా పరిశోధనకు తోడ్పడి నారని ,90మంది

## 31వ తేదీలోగా వసతులు సమకూర్చాలి

ఆగష్టు 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి అవసరమైన సదుపాయాలను గురువారం కలెక్టర్ స్నేహ శబరీష్ క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియం ఆవరణలో ఉన్న హాస్టల్ భవనాలు, అవుట్ డోర్, క్రీడా మైదానాలను పరిశీలించి వాటిలో చేపట్టాల్సిన మరమ్మతులు, కల్పించాల్సిన సదుపాయాలను విద్యార్థులకు క్రీడా సదుపాయాలు ఈనెల 31వ తేదీలోగా ఏర్పాట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా డివైఎస్ఓ అశోక్ కుమార్ ను ప్రస్తుతం ఏర్పాటు చేసిన మౌలిక వసతుల గురించి



చర్చించారు. అలాగే జేఎన్ఎస్ స్టేడియం ఆవరణలో విద్యార్థులకు హాస్టల్ వసతిలో ఉండాల్సిన సదుపాయల కల్పనకు, ఇండోర్, అవుట్ డోర్ క్రీడా సదుపాయాలు, పరికరాల ఏర్పాటుకు, అవసరమైన మరమ్మత్తులకు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఇ.ఇ. ఆర్అండ్ బీ సురేష్, నరేందర్ రెడ్డి, కోచ్ లుపాల్గొన్నారు.

## జేఎన్ఎస్ గ్రౌండ్స్ లో తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ ని పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి అవసరమైన సదుపాయాలను గురువారం కలెక్టర్ స్నేహ శబరీష్ క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియం ఆవరణలో ఉన్న హాస్టల్ భవనాలు, అవుట్ డోర్, క్రీడా మైదానాలను పరిశీలించి వాటిలో చేపట్టాల్సిన మరమ్మత్తులు, కల్పించాల్సిన సదుపాయాలను విద్యార్థులకు క్రీడా సదుపాయాలు ఈనెల 31వ తేదీలోగా ఏర్పాట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ అశోక్ కుమార్ ను ప్రస్తుతం ఏర్పాటు చేసిన మౌలిక వసతుల గురించి చర్చించారు. అలాగే జేఎన్ఎస్ స్టేడియం ఆవరణలో విద్యార్థులకు హాస్టల్ వసతిలో ఉండాల్సిన సదుపాయల కల్పనకు, ఇండోర్, అవుట్ డోర్ క్రీడా సదుపాయాలు, పరికరాల ఏర్పాటుకు, అవసరమైన మరమ్మత్తులకు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఇ.ఇ. ఆర్అండ్ బీ సురేష్, నరేందర్ రెడ్డి, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన వరంగల్ ఎంపీ

ప్రభాతవార్త సుబేదారి

:ఖిలా వరంగల్ మండలం జక్కలొద్ది లోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి గురువారంవరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య భవనంలోని డార్మెంటరీ, భోజనశాల, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల యోగక్షేమాలు, వారికి కావలసిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి భవిష్యత్ లక్ష్యాలు, ఆశయాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బోధన విధానంపై వివరాలు తీసుకుని, పాఠశాలలో



అందిస్తున్న సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రత, వసతి గదుల పరిస్థితిని ఎంపీ ప్రత్యక్షంగా పరిశీలించారు.

## తప్పుడు ఆరోపణలు మాని అభివృద్ధి పై దృష్టి పెట్టండి

.ప్రభాతవార్త సుబేదారి:

కేంద్ర మంత్రి బండి సంజయ్ గారి పై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఈరోజు హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో బీజేపీ హనుమకొండ జిల్లా తూర్పు అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ ప్రెస్ మీట్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల కిషన్ గారు, 30వ డివిజన్ కార్పొరేటర్ రావుల కోమల గారు, 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత గారు, జిల్లా కార్యదర్శి గుజ్జుల మహేందర్ రెడ్డి గారు, బైరి శ్రవణ్ గారు, ఎన్. శేషగిరిరావు, కుతురు రాజు గారు, మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి గారు మాట్లాడుతూ -ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు, కేంద్ర మంత్రి బండి సంజయ్ గారి పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బండి సంజయ్ గారు ఎల్లప్పుడూ తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, ఎన్‌హెచ్563 రహదారి అభివృద్ధి, రైల్వే అభివృద్ధి, కేంద్ర విద్యాలయాలు నుండి తెలంగాణకు వచ్చే కేంద్ర నిధుల వరకు అన్నింటికీ ఆయనే ప్రధాన కారణమని గుర్తు చేశారు.అలాగే కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఎన్నికలో పోరాడటానికి ఎప్పుడూ అర్థరహితమైన అజెండా అవసరమవుతుందని, అప్పట్లో "సంవిధానం" పేరుతో వచ్చి, ఇప్పుడు "ఓట్ చోరీ" అనే ఆరోపణతో ఎన్నికలకి వెళ్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వరుసగా ప్రతి ఎన్నికలో ఓడిపోతోందని, ఈసారి కూడా అదే విధమైన అబద్ధపు ఆరోపణలతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల కిషన్ గారు మాట్లాడుతూ -నాయిని రాజేందర్ రెడ్డి గారు కేంద్ర మంత్రి బండి సంజయ్ గారిని దూషించడం అసలు సరికాదన్నారు. తూర్పు కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా, కాంగ్రెస్ కార్పొరేటర్లు తమ వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తున్నారని (అందులో ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన నిధులు కూడా వస్తున్నాయి) పేర్కొన్నారు. 30వ డివిజన్కు వచ్చిన సుమారు ..4 కోట్ల నిధులను తిరిగి తీసుకుపోయారని అన్నారు.అలాగే నయీం నగర్ వంతెన, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు అన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని గుర్తు చేశారు. నాయిని రాజేందర్ రెడ్డి గారు, బండి సంజయ్ గారి వంటి జాతీయ స్థాయి నాయకులపై విమర్శలు చేయకుండా, స్థానిక సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు.



## భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ధర్మసాగర్ ఆగష్టు 28 (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ధర్మసాగర్ గ్రామ ప్రజలకు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో అనిల్ కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మీడియా ముఖంగా ఒక ప్రకటన విడుదల చేశారు.ధర్మసాగర్ గ్రామ ప్రజలు రానున్న 48గంటలు భారీ వర్షం ఉన్నందున అప్రమత్తం గా ఉండాలని అత్యవసరం అయితేనే బయటకు రావా లని ఇనుప స్తంభాలను తాకరాదని వర్షానికి ఇండ్లు కూలిపోయిన పశువులు చనిపోయిన ధర్మసాగర్ గ్రామపంచాయతీ కి సమాచారం అందించాలని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల 2025 ఎన్నికల దృష్ట్యా ధర్మసాగర్ గ్రామపంచాయతీ ఓటర్ లిస్టును గ్రామపంచాయతీ ఆవరణలో ప్రచురించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపాలకు క్యారం బోర్డుల పంపిణీ



ఆగష్టు 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి !! వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఆధ్వర్యంలో గణపతి నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా గురు వారం బాలసముద్రంలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా డివిజన్ కు రెండు చొప్పున గణపతి మండపాలకు క్యారమ్ బోర్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా నాయకులు రోషన్ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.

## కటకటాల వెనుకడీజిల్ దొంగ

ఆగష్టు 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:గత కొద్ది రోజుల క్రితం హనుమకొండ డిపోలో అద్దె బస్సు క్లీనర్ సుమారు 1000 లీటర్ల డీజిల్ కాజేసి ప్రైవేట్ ట్రావెల్స్ కి అమ్మడం చర్చాంశ నియంగా మారింది. వివరాల్లోకెళ్తే హనుమకొండ డిపోలో బండారి రాజు అనే అద్దె బస్సు ఓనర్ తన బస్సు టీఎస్ 03 యుబి 8488 ను హనుమకొండ డిపోలో గత ఐదు సంవత్సరాలుగా హైర్ బస్ నడుపుతున్నాడు. డ్రైవర్ల కొరత కారణంగా బస్సు డ్రైవర్ రాకపోవడంతో బస్సు ను హన్మకొండ బస్టాండ్ లో పార్కింగ్ చేశాడు. ఇదే అదనుగా భావించిన ఆ బస్సు క్లీనర్ పి. వెంకటేష్ హనుమకొండ జనగామ రూట్లో విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పి ఆగస్టు 1 నుండి 14 వ తారీకు వరకు ప్రతి రెండు రోజులకు ఒకసారి డిపోలోని డిజిల్ బస్సులో పోయించుకుని ఆ డీజిల్ ని బయట ప్రైవేటు ట్రావెల్స్ కు అమ్ముకున్నాడు.

## ఉద్యోగుల సమస్యల సాధనకు జాంగ్ సైరన్ మోగిస్తాం

.ప్రభాతవార్త సుబేదారి:

ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జేఏసీ కార్యవర్గ సమావేశం చైర్మన్ ఆకుల రాజేందర్ అధ్యక్షతన కలెక్టరేట్ లోని టీ జీ ఓస్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ,కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్,పెన్షనర్స్,నాలుగవ తరగతి ఉద్యోగ సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర జేఏసీ తీసుకుంటున్న కార్యాచరణను హనుమకొండ జిల్లాలో ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లి విజయవంతం చేయాలో చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు పూర్తికావస్తున్న సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని పేర్కొన్నారు.ఉద్యోగ నేతలుగా తమపై తీవ్రమైన ఒత్తిడి ఉందని అన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు కార్యాచరణ ప్రకారం హనుమకొండ జిల్లా నుంచి మొదటగా ఎనిమిదో తేదీన బస్సు యాత్ర మొదలవుతుందని ఆ బస్సు యాత్రలో రాష్ట్ర జేఏసీ మొత్తం హన్మకొండకు చేరుకుంటుందని ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బస్సు యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అక్టోబర్ 12వ తేదీన లక్ష మంది ఉద్యోగులతో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో మన జిల్లా నుంచి ఉద్యోగులు తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు.

# మహిళా మార్ట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టండి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**కమిషనర్ తో కలిసి కాశీబుగ్గ సర్కిల్ ఆఫీస్ వద్ద పరిశీలన**

**మహిళా సంఘాల ఉత్పత్తుల విక్రయానికి మార్ట్**



వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

మహిళా మార్ట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం కాశీబుగ్గ సర్కిల్ ఆఫీస్ వద్ద కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మహిళా సంఘాల ఉత్పత్తుల విక్రయానికి మార్ట్ ఏర్పాటు కోసం క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం మహిళలకు కోటీశ్వరులు చేయాలనే దృఢ సంకల్పంతో మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, అందులో భాగంగా స్వయం సహాయక మహిళ సంఘాల వారి వివిధ రకాల ఉత్పత్తులను ప్రోత్సహించుటకు గాను మహిళ మార్ట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు మేయర్ తెలిపారు. వరంగల్ పరిధి కి సంబంధించి కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం లో గ్రౌండ్ ఫ్లోర్ లో గల 5 గదులను పునరుద్ధరించి, నవీకరించి మహిళ మార్ట్ త్వరితగతిన ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏ సి పి లు ఖలీల్ ప్రశాంత్ ఇంచార్జి ఈ ఈ సంతోష్ బాబు, సూపరిండెంట్ హబీబ్ ఆర్ ఓ షెహజాది బేగం, టి పి ఎస్ లు అనిల్ శ్రీకాంత్ ఏ ఈ హబీబ్ తదితరులు పాల్గొన్నారు

## మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ

**ప్లాస్టిక్ వాడకం తగ్గించేందుకే:**

**మంత్రి పొన్నం సతీమణి మంజుల**

భీమదేవరపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త:



ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకే స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల అన్నారు. గురువారం రోజున మంత్రి పొన్నం తండ్రి పేరుమీద సత్తయ్య గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మండలంలోని మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకులు మంత్రి సతీమణి చేతుల మీదుగా అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ ప్లాస్టిక్, డిస్పోజల్, విరివిగా వాడడం వల్ల అనారోగ్య పాలవుతున్న దృష్ట్యా శుభకార్యాలకు కావలసిన స్టీల్ బ్యాంకు ను మహిళా సంఘాలకు అందజేయడం జరిగిందని అన్నారు. మహిళా సంఘ నాయకులు కోరుకునే విధంగా సమావేశాలకు శాశ్వత భవన నిర్మాణానికి మంత్రి చొరవతో నిర్మించేందుకు మహిళలకు హామీ ఇచ్చారు. మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, గృహ జ్యోతి ద్వారా ఉచిత కరెంటు, వడ్డీ లేని రుణాలను అందజేయడం, మహిళ ఆర్థిక అభివృద్ధికి ఆర్థిక సహకారం గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని మహిళా సంఘం నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ మండల భరతమాత సమక్ష అధ్యక్షురాలు షబానా. కాంగ్రెస్ మహిళా నాయకురాలు చిదురాల స్వరూప, సుహాసిని, ప్రవంతి, శారద, కవిత, తదితర మహిళా సంఘాల అధ్యక్షులు వివోలు తదితరులు పాల్గొన్నారు

## శిథిలావస్థలో ఉన్న నివాసాల నుండి ప్రజలను ఖాళీ చేయించాలి

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

**కమిషనర్ తో కలిసి శిథిల గృహాల పరిశీలన**

వరంగల్ జిల్లా బ్యూరో, 28 ఆగస్టు , ప్రభాత వార్త



వర్షాకాలం నేపథ్యం లో ప్రమాదకర స్థితి లో ఉన్న నివాసాల నుండి ప్రజలను ఖాళీ చేయించాలని నగర మేయర్ గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి వరంగల్ పరిధి లోని సి కే ఎం హాస్పిటల్ వెనుక వైపు గల పురాతన పాఠశాల భవనాన్ని మెదరివాడ లో తొలగించిన గృహాన్ని ఇరువురు పరిశీలించి సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లో 495 ప్రమాదకర గృహాలను గుర్తించి వాటికి నోటీసులు ఇవ్వడం జరిగిందని అత్యంత ప్రమాదకరం గా ఉన్న 180 గృహాల నుండి ప్రజలను ఖాళీ చేయించడం జరిగిందని, 25 గృహాలను తొలగించడం జరిగిందని, మరి కొన్ని నిర్మాణాల స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ఇంజనీరింగ్ విభాగం వారికి నివేదించడం జరిగిందని వారు ఆయా నిర్మాణాలను క్షేత్ర స్థాయి లో పరిశీలించి స్థిరత్వాన్ని నిర్ధారణ జరిపి తొలగించడమా? మరమత్తులు చేసుకునేలా సదరు యాజమాన్యాలకు సూచించడమా? అత్యంత ప్రమాదం గా ఉంటే వారిని వెంటనే ఖాళీ చేయించి కూల్చివేయడం జరుగుతుందని ఇందుకు అయ్యే ఖర్చును సదరు యాజమాన్యాలు భరించాల్సి ఉంటుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రాణ ఆస్తి నష్టం కలుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భం గా మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతకుల అనిల్ కుమార్ ఇన్చార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఇంచార్జి ఈ ఈ సంతోష్ బాబు, ఏ సి పి ప్రశాంత్ టి పి ఎస్ లు అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్లు ఆత్మగౌరవంతో జీవించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారం ఉంటుంది**

వరంగల్ జిల్లా బ్యూరో, 28 ఆగస్టు, ప్రభాత వార్త

ట్రాన్స్ జెండర్లు ఆత్మగౌరవంతో జీవించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి జెండర్లతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ ల సంక్షేమానికి చర్యలు చేపడతామన్నారు. ఆధార్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు జారీ తో పాటు ఆధార్ కార్డులో పేరు, జెండర్ మార్పుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ జెండర్ లందరికీ గుర్తింపు కార్డులను, రేషన్ కార్డులను అందజేస్తామన్నారు. ట్రాన్స్ జెండాలలో వికలాంగులకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు కి చర్యలు చేపడతామన్నారు. ట్రాన్స్ జెండర్లకు కార్మిక శాఖ ద్వారా లేబర్ కార్డులను అందిస్తామన్నారు. ఎంజిఎం ఆసుపత్రిలో ట్రాన్స్ జెండర్ లకు వారంలో ఒకసారి చికిత్స జరిగేలా ప్రత్యేక ఓపిని కూడా ఏర్పాటు చేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్ లకు తెలిపారు. స్వశక్తి మహిళా తరహాలో ట్రాన్స్ జెండర్ల సంఘాలు ఏర్పడితే వ్యాపార యూనిట్లకు ఏర్పాటు రుణాలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి , జడ్పీ సీఈఓ, డి ఆర్ డి ఓ రామిరెడ్డి, డి డబ్ల్యు ఓ రాజమణి, ట్రాన్స్ జెండర్ల కమ్యూనిటీ అడ్వైజర్ ఈవి శ్రీనివాసరావు, ట్రాన్స్ జెండర్ ల రాష్ట్ర అధ్యక్షురాలు ఒరుగంటి లైలా, సభ్యులు అశ్విని రేమిష, పూర్ణిమ రెడ్డి, నక్షత్ర త్రిపుర, శాస్త్రి, జాహ్నవి, తదితరులు పాల్గొన్నారు.




## గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహించాలి

**గననాధుల నిమజ్జణం ప్రదేశాల పరిశీలన**

**వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్**

వరంగల్ క్రైం ఆగస్టు28 ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ నగరంలో నవరాత్రులు పూజలు అందుకున్న గననాధుల నిమజ్జనం ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ నగరంలోని దేశాయి పేటలోని చిన్న వడ్డేపల్లి చెరువు, కాజీపేటలోని బంధం చెరువు, హనుమకొండలోని సిద్దేశ్వర గుండం, హసన్ పర్తి చెరువులను సందర్శించారు. గణేష్ నిమజ్జనానికి కావలసిన ఏర్పాట్లు, బందోబస్తు పై అధికారులతో చర్చించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు నిమజ్జనం సమయంలో రద్దీని నియంత్రించడం, ప్రజల భద్రతక వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. నగరంలోని గణేష్ మండపాల నిర్వాహకులు, స్థానిక ప్రజలు, కమిటీల సహకారంతో నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షి తంగా జరిగేలా చూడాలని కోరారు. నిమజ్జనానికి క్రేన్లు,సిబ్బంది నియామకం, విద్యుత్తు ఏర్పాట్లు, బారికేడ్ల నిర్మాణం, తెప్పల ఏర్పాటు పై సిపి అధికారులతో చర్చించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డీసీపీలు రాయల ప్రభాకర్, షేక్ సలీమా, వరంగల్ సబ్ డివిజన్ ఎస్పి శుభం ప్రకాష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి వినాయకులతోనే పర్యావరణ పరిరక్షణ

**ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్**

వరంగల్ క్రైం ఆగస్టు 28 ప్రభాతవార్త

మట్టి వినాయకులను పూజించడం పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ అన్నారు. వినాయక చవితి సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కాపాడాలని మట్టి వినాయకుల పంపిణీ కాశిబుగ్గ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహాసభ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కాపాడాలని అందరూ మట్టి వినాయకుడిని పూజించాలని అన్నారు. తొమ్మిది రోజులు నవరాత్రులు అనేక ఆటపాటలతో కార్యక్రమాలు చేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ ఆ భగవంతుడు మనందరికీ అష్ట ఐశ్వర్యాలు కలిగించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఓలం సదా శ్రీనివాస్, అల్లాడి వీరభద్రయ్య, సోమ అశోక్, పుల్లూరు రఘుబాబు, సొల్లేటి కిషన్, పెండ్యాల ప్రసాద్ యాదవ్, గణేష్, వేములపల్లి సోమేశ్వర్, శంకర్, గోపాల్ శ్రీరామ్ శ్రీనివాస్ రాంప్రసాద్ ఉమాపతి శివ నమాల కృష్ణమూర్తి సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# నిజమవుతున్న పేదల కల

**- ఇండ్ల నిర్మాణాల్లో జనగామకు రెండవస్థానం**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



నిరుపేదలకు సొంతఇళ్లను అందించే లక్ష్యంతో అమలు చేస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లాలో వేగవంతంగా జరిగేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేస్తున్నారని కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషా తెలిపారు. మొదటి విడతలో 71శాతం, రెండవ విడతలో 86శాతం గ్రౌండింగ్ పూర్తయినందున ఈ నెలలో రాష్ట్రస్థాయిలో జనగామ జిల్లా రెండవ స్థానం దక్కిన నేపథ్యంలో ప్రభుత్వం నుండి వచ్చిన ప్రశాంసపత్రం, ల్యాప్‌టాప్‌ని గురువారం కలెక్టర్ తనఛాంబర్‌లో పీడీ హోసింగ్ మాతృనాయక్ అందచేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి మన జిల్లాను రాష్ట్రస్థాయిలో మంచిస్థానంలో నిలబెట్టెందుకు ప్రజాప్రతినిధులు, మండలస్పెషల్ అధికారులు, హౌసింగ్‌శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్‌లు, ఎంపీడీఓలు, ఇంజనీరింగ్ ఎంపీవో, పంచాయతీ అధికారులు కృషి చేశారన్నారు. క్షేత్రస్థాయి లో అధికారులు నిర్మాణాల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఎప్పటికప్పుడు సందర్శించి లబ్ధిదారులతో నిరంతరం మాట్లాడుతూ ఇసుక, మొరం తదితర సామాగ్రి నిర్ణీత ధరలకు అందేలా పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. జిల్లాలో మొత్తం మొదటివిడతలో 716ఇల్లు మంజూరు కాగా, 479గ్రౌండింగ్ అయ్యాయాని, రెండవ విడతలో 5282ఇల్లు మంజూరు అవ్వగా 4341 గ్రౌండింగ్‌దశలో ఉన్నాయన్నారు. ఇందులో 2693బెస్మెంట్ లెవల్‌లో, గోడల దశలో 432, స్లాబ్‌స్థాయికి 187దశ కి చేరుకున్నాయన్నారు. ఇందుకు గాను 34.98కోట్ల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలోకి ప్రభుత్వం జమ చేసిందన్నారు. మిగతా ఇళ్ళు కూడా త్వరగా పూర్తయ్యేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలనీ, ఇందుకు లబ్ధిదారులు కూడా సహకరించి జిల్లాకు మంచిపేరు రావడానికి కృషి చేయాలన్నారు.

# జనగామ వార్త



## యువశక్తి వారియర్స్ ఆధ్వర్యంలో మట్టిగణపతి విగ్రహాలు పంపిణీ

జనగామ కల్చరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త :



వినాయకచవితి సందర్భంగా టీం యువశక్తి వారియర్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌నగర్ కాలనీ వాసులకు మట్టి గణపతి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. అదేవిధంగా టీం యువశక్తి వారియర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు మూడవ వార్షికోత్సవం సందర్భంగా మట్టిగణపతిని ప్రతిష్టించి భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీం యువశక్తి వారియర్స్ సభ్యులు అన్నం సత్యపాల్, కాదునూరి హరీశ్, ఇట్టబోయిన సందీప్, ఆకుల సందీప్, సిరికొండ మహేష్, వడ్డాలపు జగదీష్, పొన్నాల కృష్ణ, కావేరి సందీప్, కొత్తపల్లి పరమేష్, బండపల్లి శ్రవణ్, యెడ్ల క్రాంతి, కావటి అశోక్, పుట్ట నరేష్, కొత్తపల్లి వినయ్, డేగల శ్రీకాంత్, వడ్డాలపు దీపక్, వడ్డాలపు కార్తీక్, వడ్డాలపు లిఖిత్, జనగాం ప్రశాంత్, వార్డు పెద్దలు వడ్డాలపు రాజేందర్, చిగురు మాధవ్ కుమార్, అన్నంవాసు, వడ్డాలపు రాము, శ్యామ్, హరికృష్ణ, పిట్టల నరేందర్ అర్చకులు మయోజు ప్రవీణ్‌కుమార్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలో రిజర్వాయర్‌లకు జలకళ

**- సాగుకు సరిపడా యూరియా**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సాగుకు సరిపడా యూరియా అందుబాటులో ఉంటుందని, అదేవిధంగా ముందస్తు ప్రణాళికతో జిల్లాలోని రిజర్వాయర్లు జలాలతో నిండుతాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాతో కలిసి స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి యూరియా సరఫరా, సాగునీటి పైన సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ వానాకాలం సాగుకు అదనంగా 500 మెట్రిక్ టన్నుల యూరియాను ఇవ్వాలని వ్యవసాయ మంత్రితో, కమిషనర్‌తో మాట్లాడగా వారు వెంటనే స్పందించి కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. వర్షాకాలం నేపథ్యంలో చెరువులు, వాగులు కుంటలు తెగకుండ ఇసుక సంచులు తదితర వాటిని ముందస్తుగా తెచ్చుకొని తగుచర్యలు తీసుకోమని సూచించారు. సాగునీటి కి సంబందించి రెగ్యులేషన్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ అవసరాన్నిబట్టి నీటిని వదలాలని తెలిపారు. వీటితో పాటు నియోజకవర్గస్థాయిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబందించిన పురోగతిని శాసనసభ్యులు సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్షా లోమ్, ఆర్డిఓ వెంకన్న, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అంబికా సోనీ, నీటిపారుదలశాఖ ఎస్ఈ సుధీర్, నవాబ్‌పేట, అశ్వరావుపల్లి, స్టేషన్గన్పూర్, డి.ఈ.లు సునీల్ కుమార్, రవికుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు రెస్క్యూబోట్ కేటాయింపు..

జనగామ టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన ఎస్‌డిఆర్‌ఎఫ్ రెస్క్యూబోట్‌ను ఐఎస్‌యుజడ్ఇ వాహనాన్ని కలెక్టర్ కార్యాలయం ఆవరణలో అగ్నిమాపక శాఖకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందించారు. ఈ సందర్భంగా ఫైర్ అధికారులు బోటు వినియోగాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శింపజేసి తెలిపారు. భారీవర్షాలకు వరద నీటిలో చిక్కుకున్న ప్రజలను, ప్రమాదవశాత్తు చెరువుల్లో జరిగే ప్రమాదాలలో ప్రజలను కాపాడేందుకు ఈ బోటులను వినియోగించనున్నారు. అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ బి.రేమండ్ బాబు, స్టేషన్ ఫైర్‌ఆఫీసర్ బి.సాయికుమార్, లీడింగ్ ఫైర్‌మాన్ ఈ.ప్రభాకర్, డ్రైవర్స్ ఎస్‌కే. రఫీ, జె.కోటేశ్వరబాబు, ఫైర్‌మెన్స్ బి. కరుణాకర్, ఎం.కనకమల్లేశం, ఎల్.ఐలయ్య, బి.బాలకృష్ణ పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణనాథుని మహోత్సవం

జనగామ టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త :



జనగామ జిల్లా వ్యాప్తంగా గణనాథుని నవరాత్రుల మహోత్సవం బుధవారం వినాయకచవితి సందర్భంగా ప్రారంభమైంది. ఈసందర్భంగా బుధవారం జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలలోని వాడవాడన బొజ్జగణపయ్య విగ్రహాలను యువతీ యువకులు ఉత్సాహంగా ఏర్పాటుచేసిన ప్రత్యేకంగా అలంకరించిన మండపాలలో ప్రతిష్టించారు. అనంతరం గణపయ్యకు ప్రత్యేక పూజలు, పూలమాలలతో దీప ధూప నైవేద్యాలను స్వామివారికి సమర్పించారు. జనగామ జిల్లాకేంద్రంలోని రెడ్డివీధిలో ఏర్పాటుచేసిన గణపయ్యకు పూజారి శర్మ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో డా.జైన రమేష్ సంధ్య, మోకు ఉపేందర్‌రెడ్డి శ్రీలత, మార్గం రవి, శ్రీనివాస్, లక్ష్మణ్, సురేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని గుండ్లగడ్డ, బాలాజీనగర్, కుర్మవాడతోపాటు వాడవాడన బొజ్జగణపయ్యలకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

## ఘనంగా వినాయక చవితి

నర్మెట, ఆగస్టు 28 ప్రభాతవార్త :




వినాయక చవితి పండుగను నర్మెట మండలప్రజలు బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఇంటింటా వాడవాడలా బొజ్జ గణపయ్యలను ప్రతిష్టించిన భక్తులు గణనాథులకు తొలి పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఉత్సవ కమిటీలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక మంటపాలలో అందంగా అలంకరించిన వినాయకులను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా మండలంలో 120గణపతులను ఏర్పాటు చేయగా వెల్దండలో గత తొమ్మిదేళ్లుగా మట్టి గణపతిని ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు.

## జాటోత్ ఠాను నాయక్ విగ్రహం ఏర్పాటుచేయాలి

**- కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన సేవాలాల్‌సేన**

జనగామ టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త :

జనగామ పట్టణ సుందరీకరణలో భాగంగా గిరిజన మహానీయుడు జాటోత్ ఠానునాయక్ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేస్తూ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాకు గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్ మాట్లాడుతూ జనగామ పట్టణ అభివృద్ధిలో గిరిజన మహానీయుల గుర్తింపు అనివార్యమని, జాటోత్ ఠానునాయక్ విగ్రహం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. సుందరీకరణ కార్యక్రమాలలో భాగంగా జిల్లా వాసులైన మహానీయుల విగ్రహాలు ఇప్పటికే ఏర్పాటు చేస్తున్న సందర్భంగా జిల్లాకు చెందిన గిరిజన సామాజిక వర్గపు మహానీయుడు, తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి, భుక్తి, వెట్టిచాకిరి నిర్మూలన కోసం తన ప్రాణాలను అర్పించిన జాటోత్ ఠానునాయక్ విగ్రహంకూడా ప్రధాన స్థలంలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా, స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి లకు సేవాలాల్ సేన ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశామన్నారు. జాటోత్ ఠాను నాయక్ గిరిజన ఉద్యమానికి అగ్రగామి నాయకుడిగా, నేటి యువతకు ప్రేరణగా నిలిచిన మహానీయుడని, ఆయన విగ్రహం ఏర్పాటుద్వారా గిరిజనుల చరిత్రకు గౌరవం చేకూరుతుందని సేవాలాల్ సేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవలాల్‌సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ బిక్షపతి, కొర్ర రంగయ్య, భూక్య రాజునాయక్, జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ ధరావత్ ప్రకాష్, రఘునాథపల్లి మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మండల మేకలగట్టు మాజీ ఎంపీటీసీ బానోత్ బిక్షపతి, కార్యదర్శి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేసిన గోకా రామస్వామి

నర్సంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త

వినాయక చవితి పండుగ సందర్భంగా పర్యావరణ వేత్త, వన ప్రేమి అయిన గోకా రామస్వామి మట్టి, విత్తన వినాయక విగ్రహాలను తయారు చేసి స్వచ్ఛంధంగా, ఉచితంగా ప్రజలకు పంపిణీ చేశారు. గత 40సంవత్సరాలగా ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నారు. గత సంవత్సరం నుండి విత్తన గణపతులను సైతం తయారు చేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా గోకా రామస్వామి మాట్లాడుచు భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ కొరకు గత సంవత్సరం నుండి విత్తన గణపతులను తయారు చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రతీ విగ్రహం లో ఒక విత్తనాన్ని



పనస, నేరేడు, స్టార్ ఫ్రూట్ లాంటి వి విగ్రహం లో పెడుతున్నట్లు తెలిపారు. ఇట్టి విత్తన విగ్రహాన్ని కుండీలో నిమజ్జననం చేయడం వలన అందులో నుండి మొక్కలు మొలకెత్తి పెరిగి పెద్దవయి పండ్లను ఇస్తాయని అన్నారు. మట్టితో తయారీ వలన పర్యావరణం పరి రక్షి ంపబడి, విత్తనం ద్వారా మొక్కలు అభివృద్ధి చెంది చక్కటి ఫలాలను అందిస్తాయని ఆయన తెలియజేశారు. గతం లో 50 సంఖ్యతో ప్రారంభించిన విగ్రహాలు నేడు 300 కు పైగా ఉచిత మట్టి, విత్తన విగ్రహాలను పంచుతున్నట్లు గా తెలిపారు. వీటితో పాటుగా పూజకు అవసరమైన పత్రి, మారేడు, నేరేడు, ఉసిరి, సీతాఫలం లాంటివి సహితం ఉచితంగా పంచుతున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛంధంగా, ఉచితంగా మట్టి, విత్తన వినాయక (గణపతి) విగ్రహాలను సేవా భావంతో పంపిణీ చేస్తున్న గోకా రామస్వామికి స్థానిక స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు బెజ్జంకి ప్రభాకర్, బోయిని వెంకటస్వామి లు అభినందనలు తెలియజేశారు.




# తాడిచెట్టు పై పిడుగుపాటు

## - భయంతో పరుగులు తీసిన కాలనీవాసులు

నల్లబెల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త



జనావాసాలకు దగ్గరలో ఉన్న తాటి చెట్టు పై పిడుగు పడి మంటలు చెలరేగడంతో ఆ శబ్దాలకు సమీప కాలనీవాసులు భయభ్రాంతులకు గురై పరుగులు తీసిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానిక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాలనీవాసుల కథనం ప్రకారం బుధవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పండుగ కార్యక్రమంలో నిమగ్నమై ఉన్న కాలనీవాసులకు ఒక్కసారిగా వర్షం పడడంతో పాటు కాలనీకి సమీపంలో ఉన్న తాడిచెట్టు పై భారీ శబ్దంతో పిడుగు పడటంతో పాటు పెద్దగా మంటలు చెలరేగాయి. ఈ పిడుగుపాటు శబ్దానికి భయాందోళనకు గురైన కాలనీవాసులు ఇండ్లలోకి పరుగులు తీశారు. జనావాసాలకు దగ్గరలో పిడుగుపాటు పడి ఎలాంటి ప్రాణాపాయం కలగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# గ్రామ గ్రామాన గణనాథుని సంబరాలు

## భక్తిశ్రద్ధలతో గణపతి పూజలు

నల్లబెల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త



దేవతలలో అగ్ర పూజ్యుడిగా పేరుగాంచిన మహాగణపతి కి బుధవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను జరుపుకున్నారు. మండలంలోని గ్రామ గ్రామాన భక్తులు గణపతి మండపాలన ఏర్పాటు చేసుకొని అందులో గణపతి విగ్రహాలను ప్రతిష్టించి నవరాత్రి వేడుకలను ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో స్వామిని వేడుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువజన సంఘాలు కుల సంఘాలు వివిధ దుకాణాల సముదాయాలు వారి వారి ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా గణపతి దేవుని ఏర్పాటు చేసుకొని పూజలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ అభయ నాగేంద్ర స్వామి దేవాలయంలో శ్రీ షిరిడి సాయినాథ్ దేవాలయంలో వాగ్దేవి కళా సంస్థ ఆధ్వర్యంలో గుండ్లపహాడ్ శివాలయం తో పాటు మేడపల్లి సీతారామచంద్రస్వామి ఆలయంలో సంబంధిత ఉత్సవ నిర్వాహకులు గణనాథుని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దీంతో మండలంలోని అన్ని గ్రామాలలో గణనాధుని పూజలు భజనలు అంబరాన్ని అంటాయి. మొత్తంగా మండలంలోని ప్రతి గ్రామంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

# అద్వానంగా మారిన రోడ్డుకు

## యూత్ సభ్యుల శ్రమదానం

చెన్నారావుపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త

మండలంలోని శంకరంతండా గ్రామశివారు వాయిల్‌తండా మట్టిరోడ్డుకు స్థానిక యూత్ యువకులు శ్రమదానం చేపట్టారు. వాయిల్‌తండా నుంచి ప్రధాన రహదారి వరకు ఉన్నటువంటి మట్టిరోడ్డు గతంలోనే గుంతల మయంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రోడ్డు బురదమయంగా అస్థవ్యస్థంగా మారిపోయింది. దీంతో నడిచివెళ్లాలన్నా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటు గ్రామపంచాయతీ కాని ఇటు అధికారులు కాని ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయారు. దీంతో తండాయువకులే ముందుకు వచ్చి మట్టిపోసి శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షులు బోడ నరేష్, ఉపాధ్యక్షులు జరుపుల నవీన్, కార్యదర్శి హలావత్ రమేష్ తదితరులు ఉన్నారు.



# ప్రజలపై భారాలు పెంచడానికే

## కేంద్ర విద్యుత్తు చట్టం

### -బషీర్ బాగ్ అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు

నర్సంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త



విద్యుత్ రంగాన్ని ప్రైవేటుకరించి ప్రజలపై భారాలు మోపేందుకే నూతన కేంద్ర విద్యుత్ చట్టాన్ని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రజా వ్యతిరేక నూతన కేంద్ర విద్యుత్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని లేకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. గురువారం ఎంసిపిఐ(యు) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేటలోని స్థానిక ఓంకార్ భవన్ లో విద్యుత్ పోరాట అమరవీరులు రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ల 25వ వర్ధంతి డివిజన్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు రాష్ట్రాల పరిధిలో ఉన్న విద్యుత్తు రంగాన్ని కేంద్రం పరిధిలోకి తీసుకువచ్చి నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని పార్లమెంట్లు ప్రవేశపెట్టిందని ఈ క్రమంలో స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమవుతున్నారని తమ ఇష్టానుసారంగా కరెంటు చార్జీలను పెంచేందుకు పూనుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతు సంఘాలు కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని నిరసిస్తూ ఉద్యమాలు చేస్తున్న మోడీ ప్రభుత్వానికి కనీస చలనం కలగకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా కేంద్రం తీసుకువచ్చిన నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు, వంగళ రాధసుద, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, డివిజన్ నాయకులు కర్నే సాంబయ్య, భైరబోయిన నరసయ్య, గడ్డం స్వరూప, గుర్రం రవి, గణిపాక బిందు, కందికొండ సాంబయ్య, అజయ్, విజయ, లక్షి ్మ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బాదితునికి మొబైల్ అందించిన సీఐ

నర్సంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త



మండలంలోని మహేశ్వరం గ్రామానికి చెందిన వీరమల్ల రాజిరెడ్డి అనే వ్యక్తి జూన్ నెలలో తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకోగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌ను పోలిస్ సిబ్బంది కనుగొని పట్టుకున్నారు. ఇట్టి మొబైల్‌ను గురువారం సీఐ రఘుపతి బాదితుని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ పోగొట్టుకున్న బాధితులు సీఈఐఆర్ యాప్‌ను సద్వినియోగం

# పట్టణంలో కొలువుదీరిన గణనాథులు

నర్సంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త



నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుదవారం నర్సంపేట పట్టణంలో వినాయక విగ్రహాలు వెలిశాయి. పలు వాడలలో ఈ విగ్రహాలను భక్తులు ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. ప్రధానంగా వరంగల్‌రోడ్డు, నెక్కొండ రోడ్డు పాఖాల రోడ్డు, మహబూబాబాద్‌రోడ్డు, మల్లంపల్లి, మాదన్నపేట రోడ్లకు ఇరువైపులా విగ్రహాలు వెలిశాయి. అదేవిధంగా పట్టణంలోని పలు వీది సంఘాలు వర్తక వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో విగ్రహాలను నెలకొల్పారు. అంగడి బజారులో సైతం విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పట్టణానికి చెందిన ప్రముఖ దంత వైద్యురాలు సింగిరికొండ శీతల్ ఆసుపత్రిలో వినాయక విగ్రహం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి రోజు గణనాథునికి పూజలు నిర్వహిస్తున్నారు.

# సన్నాక సమావేశానికి తరలిన జనం

నల్లబెల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త

సెప్టెంబర్ 9న హైదరాబాదులో జరుగు పెన్షన్ దారుల మహాగర్జన యుద్ధభేరి బహిరంగ సభను విజయవంతం చేయడం గురువారం గీసుకొండ మండలం ఊకల్ ఎస్ ఎస్ గార్డెన్ లో జరిగే పెన్షన్ దారుల సన్నాహక సమావేశానికి నల్లబెల్లి మండలం నుండి భారీగా వివిధ రకాల పెన్షన్ దారులు ఎంఎస్ఎఫ్ ఎమ్మార్పీఎస్ నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు వివిధ రకాల పెన్షన్ దారులకు పెన్షన్ పెంచుతామని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు పెన్షన్ దారులకు పెన్షన్ పెంచకపోవడం బాధాకరమని ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న సన్నాక సమావేశానికి బయలుదేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఎంఎస్ఎఫ్ ఎమ్మార్పీఎస్ జిల్లా నియోజకవర్గ మండల నాయకులు వికలాంగులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

**విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించిన ఎమ్మెల్యే జీఎస్సార్**

**మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే**

**వంటగదిలో ఆహార పదార్థాలను రుచి చూసిన ఎమ్మెల్యే**

భూపాలపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త



విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఉదయం భూపాలపల్లి మంజూరునగర్ లోని ప్రభుత్వ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంట గదిలో విద్యార్థులకు పెట్టే ఆహార పదార్థాలను మీడియా మిత్రులతో కలిసి టేస్ట్ చూశారు. అనంతరం ఎమ్మెల్యే అన్ని తరగతి గదులను కలియ తిరుగుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. తరగతి గదుల్లో కూర్చోడానికి బెంచీలు కావాలని పలువురు విద్యార్థులు అడిగారు. అదేవిధంగా, తరగతి గదులకు కిటికీలు లేకపోవడంతో వర్షం వచ్చినప్పుడు వర్షం నీరు తరగతి గదుల్లోకి వస్తుందని పలువురు విద్యార్థులు తెలిపారు. సీసీ రోడ్లు, బాత్రూమ్స్, డార్మెటరీ, డ్రైనేజీ, తరగతి గదిలోకి పాములు రావడం తదితర సమస్యలను విద్యార్థులు వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కమిషనర్ బిరు శ్రీనివాసులు అట్టి సమస్యలను త్వరితగతిగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంద న్నారు. అన్ని వసతి గృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మొరంచపల్లి వాగు వరద ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే

భూపాలపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త



జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు భూపాలపల్లి మండలం మొరంచ పల్లి గ్రామ శివారులోని మొరంచపల్లి వాగు వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తోంది. కాగా, ఈరోజు గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక నేతలతో కలిసి వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వాగులు, వంకలు వరద నీటితో పొంగిపొర్లడంతో నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను అంచనా వేసి, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన సహాయ చర్యలను చేపట్టాలని ఆదేశించారు. వరదల కారణంగా ఎవరికీ ఇబ్బంది కలగకుండా, ఎక్కడైనా ప్రమాద పరిస్థితులు ఏర్పడితే అక్కడ వెంటనే స్పందించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

## సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్

భూపాలపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మాచర్ల వంశీకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో 18 ఆవిర్భావ దినోత్సవం జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ సీనియర్ నాయకులు అంబాల చంద్ర మోళిమాదిగ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ హాజరై మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగ ంగా వికలాంగులకు పెన్షన్ 6000 పెంచుతామని హామీ ఇచ్చి 20 మాసాలు గడిచిన నేటి వరకు అమలు చేయడం లేదన్నారు పరువు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో పెన్షన్ పెంచి అందజేస్తుండగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రం గత బి.ఆర్.ఎస్ అమలు చేసిన విధానాన్ని మాత్రమే అమలు చేస్తూ పెన్షన్ అందజేస్తుందన్నారు ఈ విషయంలో పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూగతంలో పరేడ్ గ్రౌండ్లో జరిగిన ధర్మ యుద్ధాన్ని, విశ్వరూపాన్ని తలపించేలా వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల మహా గర్జనను నిర్వహించడం జరుగుతుందన్నారు.పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.... నిర్వహించబోతున్నా ఈ మహా గర్జనకు 50 లక్షల కుటుంబాలకు అసరా పెన్షన్దారుల సమస్యనుపాలక, ప్రతిపక్షాలు విస్మరించిన ఈ సమయంలో మనం నిర్వహించబోయే ఈ మహా గర్జనను సవాలుగా ప్రతి ఒక్కరూ జిల్లాలో ఉండబడిన జాతీయ రాష్ట్ర గ్రామ ప్రతిఒక్క కార్యకర్త సవాల్ గా తీసుకోవాలని కోరారు. సెప్టెంబర్ 9వ తారీఖున జిల్లా నుంచి ప్రతి మండలం నుంచి గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేదలకు వరం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

చిట్యాల, ఆగస్టు 28 ప్రభాతవార్త :



కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ పథకం నిరుపేదలకు వరమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్ అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ది వాళ తీసిందని మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్న భిన్నంగా ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేరుస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని ఆదరించి , అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గూ ట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, జిల్లా, మండల నాయకులు చిలుకల రాజ కొమురయ్య, బుర్ర శ్రీనివాస్, అల్లకొండ కుమార్, గడ్డం కొమరయ్య, మాజీ ఎంపీటీసీ దెబ్బేట అనిల్,బుర్ర లక్ష ్మణ్ గౌడ్, గంగాధరి రవీందర్, చిలుముల రాజమోళి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 16 గ్రామాలకు చెందిన 49 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతులమీదుగా




## పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పడుతుంది

**కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ**

**మొత్తం చెక్కులు 296.. వాటి విలువ మొత్తం రూ.2,96,34,336..**

**పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదన్న ఎమ్మెల్యే..**

**భూపాలపల్లి లో రేషన్ కార్డులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే**

భూపాలపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త



రాష్ట్రంలో పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి ్మ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పడుతుందని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి ్మ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 296 మంది కళ్యాణలక్ష్మి ్మ మరియు షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ.2,96,34,336 విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఆయా మండలాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కళ్యాణలక్ష్మి ్మ పథకం పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తుందన్నారు. ఈ పథకం ద్వారా అనేకమంది యువతులు సుఖసంతోషాలతో కొత్త జీవితాన్ని ఆరంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతీ అర్హులైన వారందరికీ సహాయం అందేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. పేద, నిరుపేదలకు అండగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్రంలో చాలా కాలం తర్వాత ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొని, ఆఫీసుల చుట్టూ కాళ్ల చెప్పులరిగేలా తిరిగి అలిసిపోయారే, తప్ప వారికి ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని ఎద్దేవా చేశారు. ప్రజా ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగు తుందని, గతంలో ఉన్న రేషన్ కార్డులలో వారి కుటుంబ సభ్యులను జత చేయడం జరిగిందని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు,

# అవసరమైతే తప్పా ప్రజలు బయటకు రావోద్దు

**-బయ్యారంలో ఆకస్మిక తనిఖీలు చేసిన**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**బయ్యారం,ఆగస్టు28,ప్రభాతవార్త:**



రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎవరు కూడా అత్యవరసమైతే తప్పా బయటకు రావోద్దని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం బయ్యారం మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని, లేబర్ రూం, వార్డులు, మందుల స్టోర్ గది, ఈడిడి, ఐపి,ఓపి, సిబ్బంది హాజరు పట్టిక, స్టార్ రిజిస్టర్‌లను పరిశీలించారు. షెడ్యూల్ ప్రకారం వైద్యశిభిరాలు నిర్వహించాలని, సాధారణ ప్రసవాలను ప్రొత్సహించాలని, మాతా శిశు మరణాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి బోధన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం శుభ్రంగా అందించాలని, తరగతిగది, వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాల న్నారు. బయ్యారం-నామలపాడు రహదారి మద్యలో ఉన్న లోలెవేల్ బ్రిడ్జిని సందర్శించి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎవరు కూడా చేపల వేటకు వెళ్లొద్దని, చెరువు యొక్క స్థితి గతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. కలెక్టర్ వెంట తహాశీల్దారు నాగరాజు, డాక్టర్ విజయ్‌కుమార్, ఎంపిడివో విజయలక్ష్మి, సంబందిత అధికారులు ఉన్నారు.

# నేత్రదానం చేయండి.. మరణాంతరం జీవించండి

**-జిల్లా వైద్యాఆరోగ్య శాఖ అధికారి రవిరాథోడ్**

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు28,ప్రభాతవార్త:**



నేత్రదానాన్ని ప్రొత్సహించి నేత్రదానం చేసి మరణాంతరం జీవించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మనిషి మరణాంతరం కళ్లను కాల్చకుండా, పూడ్చకుండా నేత్రదానం చేయాలని సూచించారు. కంటి చూపు ఒకసారి పోతే తిరిగి రాదని కంటికి ఏటువంటి ప్రమాదం జరుగకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. దేశంలో 12లక్షల మంది కార్నియా అంధత్వంతో బాధపడుతున్నారని ఇందులో ఎక్కువమంది పిల్లలు ఉన్నారన్నారు. కార్నియా వలన నల్లపాపకు కలుగు అంధత్వం, నివారణ గురించి 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏ వయస్సు వారైనా మరణించిన ఆరు గంటల్లోగా నేత్రాలను సేకరించాలని, కంటి అద్దాలు ధరించేవారు, మధుమేహ రోగులు, అధిక రక్తపోటు, కంటి శుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారైనా నేత్రదానం చేయవచ్చున్నారు. నేత్రదానం చేసే వారు మరణించిన సమయంలో ముందుగా నేత్రదాన సేకరణ కేంద్రానికి ఫొన్‌చేయాలని, గదిలో ఫ్యాన్ ఆఫిచేసి, మృతుని కళ్లను మూసి ఉంచి కంటి రెప్పలపై తడిగుడ్డను, ఐస్ ముక్కలను ఉంచాలని, నిపుణులు మృతుని వద్దకే వచ్చి 15-20నిమిషాల్లో ప్రక్రియ పూర్తి చేస్తారన్నారు. నేత్ర సేకరణ నుండి కార్నియా అమర్చే వరకు అంతా ఉచితంగానే నిర్వహించబడుతుందన్నారు. కంటి సంబందిత వ్యాదులకు సలహాలు, చికిత్స, ఆపరేషన్లను జిల్లా ఆసుపత్రి, ఆప్తల్మిక్ అధికారులు ఉన్నటువంటి ఆసుత్రులు/ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఉచితంగా లభిస్తాయని తెలిపారు.

# హార్టికల్చర్ యూనివర్సిటీ మల్యాలలోనే ఏర్పాటు చేస్తాం

**-మానుకోట అభివృద్ధే నా ద్యేయం**

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

**మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు28,ప్రభాతవార్త:**



జిల్లాలో హార్టికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం స్థల కొరతతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అయినా ఎట్టి పరిస్థితిల్లో యూనివర్సిటీని స్థానికంగా మల్యాల కేంద్రంలోనే ఏర్పాటు చేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. గురువారం మల్యాలలో హార్చికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటుకై స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబాబాద్ అభివృద్ధే ద్యేయంగా పనిచేస్తానన్నారు. జిల్లాలో అప్పనంగా సంపాదించుకున్న అక్రమారుల నుండి ప్రభుత్వ భూమిని తిరిగి స్వాదీనం చేసుకొనివారిని ప్రజల ముందు నిలబెడుతానని తీవ్రస్థాయి విమర్శించారు. ప్రజల, ప్రభుత్వ ఆస్తులను దోచుకున్న వారిని ఏ ఒక్కర్ని వదిలేదని తీవ్రస్థాయి ద్వజమెత్తారు. ఈ సందర్భంగా మల్యాలలో ప్రజలు, అధికారులతో మాట్లాడారు. ఎమ్మెల్యే వెంట అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు.

# మానుకోట కేంద్రంగా రైల్వే కోచ్‌ఫ్యాక్టరీకి సన్నాహాలు

**-స్థల మ్యాప్ పరిశీలన**

**-మానుకోట భూకబ్జాలపై విచారణ జరిపిస్తా**

**-మానుకోట ఎమ్మెల్యే మురళినాయక్**

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు28,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంగా రైల్వేకోచ్ ఫ్యాక్టరీకి స్థల మ్యాప్‌ను గురువారం ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అధికారులతో కలసి స్థానిక అనంతారం పరిసర ప్రాంతాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి 200ఏకరాల ప్రభుత్వ భూమిని గుర్తించామన్నారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి సంబందించి రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి నివేదిక అందించనట్లు తెలిపారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలోని యువత ఉపాధి కోసం వలస బాట పట్టారన్నారు. ఒక్క నిరుద్యోగికి కూడా ఉపాధి కల్పించలేదని వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని రేవంత్‌రెడ్డి సర్కార్ ఎన్నో సాంకేతిక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. నియోజకవర్గంలో ఐదువేల ఏకరాలకు పైగా ఉండాల్సిన భూమి గత బిఆర్ఎస్ పాలనలో కబ్జాకు గురైందని విమర్శించారు. ప్రస్తుతం ప్రభుత్వ రంగ సంస్థల నిర్మాణం, పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. నియోజకవర్గ ప్రజలు సహకరిస్తే మానుకోటలో కబ్జాకు గురైన భూమిని ప్రజల అవసరాల నిమిత్తం వినియోగిద్దామన్నారు. ఎమ్మెల్యే వెంట తహాశీల్దారు రాజేశ్వర్, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ముందుచూపు లేని పాలనలో రైతుల ఇబ్బందులు

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు28,ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వ ముందుచూపు లేని పాలనలో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ విమర్శించారు. గురువారం స్థానిక కంకరబోడ్ ప్రధాన రహదారిలో రైతులతో కలసి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే మోసపోతామని గతంలోనే కేసీఆర్ చెప్పారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్రప్రభుత్వ మూందుచూపు లేని పాలనతో యూరియా బస్తాల కోసం రైతన్నలు తీవ్రస్థాయిలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మార్పు తెస్తానన్న రేవంత్‌రెడ్డి ఇదేనా నీ మార్పు అని ఎద్దేవా చేశారు. ఒక వైపు రాష్ట్రం వరదల్లో కొట్టుకపోతుంటే ముఖ్యమంత్రికి మాత్రం మూసి సుందరీకరణే ముఖ్యమా అని మండిపడ్డారు. సహాయం కోసం బాధితులు ఎదురుచూస్తుంటే కాంగ్రెస్ నాయకులు పత్తాలేరని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని రైతులకు యూరియా అందజేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధే నా ద్యేయమని, ఎల్లప్పుడు నియోజకవర్గ ప్రజల కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తునే ఉంటాన న్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# కష్టాల్లో ఉన్న బాల్యమిత్రునికి ఆర్థిక చేయూత

**బయ్యారం,ఆగస్టు28,ప్రభాతవార్త:**



మండలకేంద్రంలోని కోడి వెంకన్న తల్లి కోడి వీరమ్మ ఇటీవల అనారోగ్య కారణాల రిత్య మరణించారు. చిన్ననాటి స్నేహితుని తల్లి మరణించడంతో బాల్య మిత్రుని ఆర్థిక ఇబ్బందులను గమనించిన కోడి వెంకన్న(1998-99)బ్యాచ్‌కు చెందిన బాల్య మిత్రులు అందరు కలసి కొంత నగదును జమచేసి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్‌రెడ్డి, షేక్ ఖాసీం, మొగిలిచెర్ల సురేష్, ఎం.డి ఫరూక్, రావుల రాకేష్, తిలక్, కాంబాల కోటేశ్వరరావు, హేమంత్‌కుమార్, శ్రీనివాస్, బిక్కి శ్రీనివాస్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగుచేయాలి

**-జిల్లా హార్టికల్చర్ అధికారి జీనుగు మరియన్న**

**మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు28,ప్రభాతవార్త:**



రైతులు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగుచేసి అధిక లాభాలు పొందాలని జిల్లా హార్టికల్చర్ అధికారి జీనుగు మరియన్న అన్నారు. గురువారం జిల్లాలోని డోర్నకల్ మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో సాగుచేస్తున్న ఆయిల్‌ఫామ్, అంతర పంటలు, పూలతోటలను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు నికర ఆదాయం ఇచ్చే కూరగాయాల పంటలను సాగుచేయాలని విజ్ఞప్తి చేశారు. పామాయిల్ తోటలలో మొదటి నాలుగు సంవత్సరాల్లో అంతర పంటల కింద కూరగాయాలు సాగుచేసే ప్రతి రైతుకు ఎకరానికి రూ.2100/- అందించడం జరుగుతుందన్నారు. కూరగాయాల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రొట్రేస్లలో నారు పెంపకం, ఎత్తుమడులు, మల్చింగ్, బిందుసేద్యం, ఫర్టిగేషన్, వేపపిండి, ఆముదం పిండి వాడకం, వేపనూనె పిచికారి చేయడం, పసుపురంగు అట్టాలు వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడడం, పందిరిపై కూరగాయాల సాగు, ట్రెల్లిస్ మెథడ్‌లో టమాటా సాగు మొదలైన పద్ధతులను పాటించాలన్నారు. బోర్ల కింద ఆయిల్‌ఫామ్, పండ్లతోటలు, కూరగాయాలు, పూలు, మల్బారి పలు రకాల ఉద్యానపంటలు సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి శాంతిప్రియ, రైతులు నాగేశ్వరరావు, కోండల్‌రావు, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారిని సన్మానించిన టిఎన్‌జీవోస్ అధ్యక్షుడు

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు28,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పదవీ విరమణ కార్యక్రమంలో భాగంగా టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్, జిల్లా ట్రెజరర్ ఏం.రోహిత్‌లు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. గత పదోవతరగతి పరీక్షల్లో రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లాను మొదటిస్థానంలో నిలబెట్టడంలో చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఉద్యోగుల జీవితాల్లో పదవీ విరమణ తప్పదని అన్నారు. ఆయన వెంట ఏం.గణేష్, ముఖాహిద్ తదితరులు ఉన్నారు.

## రేషన్ లబ్దిదారుల్లో ఆనందం

నెల్లికుదురు, ఆగస్టు 28, ప్రభాతవార్త



కాంగ్రేస్ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజలకు రేషన్‌కార్డులను అందచేయడంతో రేషన్‌కార్డులు పోందిన లబ్దిదారుల్లో ఆనందరం నెలకొందని మండలంలోని బోటిమీది తండా కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు జాటోతు వీరన్న అన్నారు.గురువారం తండాలోని అర్హులైై మంజూరైన 55మంది లబ్దిదారులకు గ్రామపంచాయతీ కార్యదర్శి చుక్క ప్రవీణ్‌తో పాటు తండా నాయకులతో కలిసి రేషన్ మజూరి పత్రాలను అందచేశారు. గ్రామప్రజలు,నాయకులు పాల్గోన్నారు.

## అభ్యంతరాలు ఉంటే తెలియచేయండి

నెల్లికుదురు, ఆగస్టు 28, ప్రభాతవార్త



ఓటరు జాబితా ప్రతులను ప్రభుత్వం ప్రటించిన సందర్భంగా జాబితాల్లో అభ్యంతరాలున్నచో సవరించడం కోసం నిర్ణిత గడువులోపు తెలియచేయాలని ఎంపిడిఓ కుమార్ అన్నారు.గురువారం గురువారం మండలంలోని ఆయా గ్రామాల గ్రామపంచాయతీల వద్ద,ఆయా గ్రామాలకు సంభందించిన ఓటరు జాబితాలను ప్రదర్శించారు.ఓటరు జాబితాల్లో ఏలాంటి అభ్యంతరాలు ఉన్నా నేడు సాయిత్రం వరకు ( 29 శుక్రవారం) వరకు పిర్యాదు చేయాలని,అనంతరం మరుసటి రోజు 30న శనివారం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ తెలిపారు.

## మేడిపల్లి అడవుల్లో యువతి మృతదేహం..!

**-ఈనెల 6న చిట్యాలలో మిస్సింగ్ కేసు**

**-28న వెలుగులోకి యువతి మృతదేహం**

**-ప్రేమ వ్యవహరమే హత్యకు దారితీసిందా..?**

కాటారం, ఆగస్టు 28, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లి అటవీ ప్రాంతంలో ఓ యువతి మృతదేహం లభ్యం అయ్యింది. ఇందుకు సంబంధించిన వివరాల మేరకు..జిల్లాలోని చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన కప్పల వర్షిణి అలియాస్ సోని(22) అనే యువతి హత్యకు గురైనట్లు తెలిసింది. వర్షిణి తల్లి కవిత ఈనెల 6న చిట్యాల పోలీస్ ఠాణాలో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. కాగా వర్షిణి తండ్రి కుమారస్వామి గత రెండు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈతరుణంలోనే గురువారం యువతి వర్షిణి మృతదేహం కాటారం మండలంలోని మేడిపల్లి అడవుల్లో లభ్యం అయ్యింది. కాగా యువతి సమీప మండల వ్యక్తితో ప్రేమ వ్యవహారం కారణంగానే గత కొన్నాళ్ల క్రితం వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ప్రేమ వ్యవహరంతోనే వర్షిణి హత్యకు గురైందా..లేక వేర ఇతర కారణాలతోనేనా అని తెలియరాలేదు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.





## పేద ప్రజల ఆకలి తీర్చేలా పని చేయండి

**-అవకతవకలు పాల్పడితే సహించే ప్రసక్తి లేదు**

**-ఇజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్**

మల్హర్‌రావు, ఆగస్టు 28, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన 16వ ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దండు రమేష్ మాట్లాడుతూ..పేద ప్రజలు ఏ ఒక్కరోజు ఆకలితో ఉండకూడదు అని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేద ప్రజల యొక్క ఆకలి తీర్చే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గతంలో జరిగిన అనేక అవకతవకల కారణంగా రాష్ట్రానికి రావలసిన నిధులు 100% నుండి 52 శాతానికి పడిపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది అవినీతి అక్రమాలకు తావు లేకుండా పేద ప్రజల పక్షాన పని చేయాలని, గతంలో మాదిరిగా అవినీతి అవకతవకలు జరిగితే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ స్థాయిలో మొదటిసారి సమావేశానికి విచ్చేసిన సందర్భంగా దండు రమేష్‌కు అధికారులు శాలువాతో సన్మానించారు.

## ఏటీసీ కోర్సులతో బంగారు భవిష్యత్తు

**-ఏఎంసీ చైర్‌పర్సన్ తిరుమల-సమ్మయ్య**

కాటారం, ఆగస్టు 28, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గం కాటారం మండలకేంద్రంలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్‌లో గల ఆరు కోర్సులలో ప్రవేశాలు పొంది కోర్సు పూర్తి చేసిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాటారం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య అన్నారు. గురువారం సెంటర్‌ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐటిఐ ఇంచార్జ్ ప్రిన్సిపల్ గోలి తిరుపతి, సిబ్బందితో సమావేశమై కోర్స్ వివరాలు, ఖాళీ సీట్ల అంశాలపై చర్చించారు. రెండు రోజుల్లో పూర్తిస్థాయి అడ్మిషన్లు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ..మారుమూల గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన ధ్యేయంగా మంత్రి శ్రీధర్‌బాబు ఏటీసీ టెక్నాలజీ కోర్సులను అందుబాటులోకి తేవడం జరిగిందని, పదవ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తయిన యువతీ, యువకులంతా ఈ సదవకాశాన్ని వినియోగించుకొని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు. కోర్సు పూర్తయిన వెంటనే 40వేల వేతనంతో ఉపాధి కలిగేలా మంత్రి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారన్నారు.



# తొర్రూరు వార్త

## రోడ్డు ప్రమాదాలకు నెలవుగా కేసముద్రం తొర్రూరు ప్రధాన రహదారి

ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 28



మండల కేంద్రం నుండి తొర్రూరు వైపు వెళ్ళు డబుల్ రోడ్డు ప్రమాదాలకు నెలవుగా మారింది రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించడం లేదు మండలంలోని సిసి రోడ్డు తండాలో మరియు చిన్ననాగారం,తార సింగ్ భావితండా సమీపంలో అనేక చోట్ల తారు కొట్టుకుపోవడంతో పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. నెలలు గడుస్తున్నా ఆర్ అండ్ బీ అధికారులు వాటిని పూడ్చడం లేదని తాము ప్రమాదాల బారినపడి తరచూ గాయపడుతున్నట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు దెబ్బతిన్న రోడ్లను వెంటవెంటనే గుర్తించి ప్రమాదాలు జరగకుండా మరమ్మతులు చేయాలని మండలంలోని పలు గ్రానైట్ క్వారీల నుండి భారీ వాహనాలతో అనునిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిని పట్టించుకోవడంలేదని వాహనదారులు వాపోతున్నారు రోడ్డుపై పడిన గుంతలు, దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట ఆగస్టు 28 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో గురువారం జయపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు రావుల శీను సమ్మక్క కుమార్తెలు ప్రియమణి ప్రియ నూతన వస్త్ర అలంకరణ శుభకార్యానికి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారుల ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు నరసింహారెడ్డి లింగారెడ్డి శ్రీనివాస్ బిక్షం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ట్రాలే.. మండపం

నర్సింహులపేట ఆగస్టు 28 ప్రభాతవార్త



లంబోదరుణ్ణి సాధారణంగా ఎక్కడైనా నేల మీదనో.. ఏర్పాటు చేసిన స్టేజీ మీదనో.. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గద్దెల మీదనో ఏర్పాటు చేస్తారు.కానీ ఇక్కడ మీరు చూస్తున్న లంబోదరున్ని రైతులకు చెందిన రెండు ట్రాక్టర్ ట్రాలీల్లో ప్రతిష్టించారు. ఈ విన్నూత్న సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం వంతడపల గ్రామంలో జరిగింది.ప్రతిష్టించిన ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు మాట్లాడుతూ.. స్టేజీ ఏర్పాటుకు సెంట్రింగ్ లేకపోవడం మరియు ఎక్కువ ఖర్చు అవుతుండడంతో ఇలా రైతులకు చెందిన రెండు ట్రాక్టర్ ట్రాలీల్లో ప్రతిష్టించినట్లు తెలిపారు.వృదా ఖర్చులు లేకుండా ఇలా వినూత్నంగా ఏర్పాటు చేయడంతో పలువురు వారిని అభినందిస్తున్నారు.

## గ్రామగ్రామాన గణపయ్యల సందడి

*గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త*

మండలంలో సిద్ధి వినాయక చవితి సంబురాల సందర్భంగా గ్రామగ్రామాన గణపయ్యల సందడి నెలకొంది. చిన్నాపెద్ద తేడా లేకుండా ఈసారి పోటీ పడి గ్రామాల్లో గణేష్ మండలపాలను ఏర్పాటు చేసారు. నిర్వాహకుల స్థాయికి తగినట్లు విగ్రహాలను ఖరీదు చేసి మండపాల్లో పురోహితుల పూజల నడుమ వాటిని ప్రతిష్టించారు. స్థానిక ఎన్నికల సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు గణేష్ ఉత్సవాల నిర్వహణకు చందాలివ్వడంలో పోటీపడ్డారు. ఈనెల 27న వినాయకచవితి సందర్భంగా మండలంలోని 41 గ్రామపంచాయతి పరిధిల్లోని అన్ని ఆవాస ప్రాంతాలు, పలు వీధుల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. రంగురంగుల విద్యుద్దీపాలు, డిజె సౌండ్స్ ఏర్పాటు చేసి భక్తులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణస్వామి, సనాతన శివాలయంలో ఎప్పటిలాగే గణపతి విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తుండగా పలు వీధుల్లో కూడా గణపతి మండపాలు ఏర్పాటు చేసారు. ఇప్పటి వరకు పోలీసుల లెక్కల ప్రకారం మండల వ్యాప్తంగా 116



గణపతి మండపాలు ఏర్పాటు చేసినట్లు తెలుస్తున్నది. అయితే ఈ సంఖ్య గత సంవత్సరం కన్నా కొంత తక్కువనే చెప్పవచ్చు. ఇదిలా ఉండగా మండపాలకు ఉచిత విద్యుత్ కొరకు మండల వ్యాప్తంగా 200 పైచిలుకు రిజిష్టర్ అయినట్లు విద్యుత్ అధికారుల ద్వారా తెలుసింది. దీనిని బట్టి మండలంలో పెద్ద సంఖ్యలోనే గణేష్ విగ్రహాల ఏర్పాటు జరిగిందని చెప్పవచ్చు. గణేష్ ఉత్సవాలలో భాగంగా మండలంలో మూడవ రోజు నుండే నిమజ్జన కార్యక్రమాలు జరగనున్నాయి. వచ్చేనెల 7న సంపూర్ణ చంద్రగ్రహణం ఉన్న నేపథ్యంలో ఆలోపే నిమజ్జన ప్రక్రియ పూర్తి చేయాలని పండితులు చెపుతున్న క్రమంలో మండలంలో సెప్టెంబర్ 6లోపే అన్ని విగ్రహాలను నిమజ్జనం చేయనున్నట్లు తెలిసింది.

## హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

*భువనగిరి రూరల్ ఆగస్టు 28 ప్రభాతవార్త:*

అకాల వర్షాల కారణంగా భువనగిరి మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి,



సిరివెనికుంటలో రహదారిపై పొంగి పొర్లుతున్న వాగులను గురువారం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యటించి పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ఇదే రహదారిపై ప్రతినిత్యం ప్రయాణం చేస్తున్న భువనగిరి ఎమ్మెల్యే, ఎంపీ సమన్వయ లోపంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలు చేసి యదేచ్చగా ఫ్లాట్లు చేయడం వల్ల వరద నీరు రహదారులపై చేరి ప్రయాణికులకు, రవాణా సౌకర్యానికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నయని అన్నారు. తక్షణమే ఈ రహదారులపై బ్రిడ్జిలను నిర్మించి ప్రయాణికులను ప్రాణాపాయం నుండి కాపాడాలని కోరారుపాశం భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సురేష్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి ఆకుతోట రామకృష్ణ కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహ్మారావు, మండల ప్రధాన కార్యదర్శి మాటూరీ అనిల్ గౌడ్,మండల సీనియర్ నాయకులు క్యాసాని శ్రీనివాస్, కొత్తపల్లి చంద్రశేఖర్,మాణిక్యం రెడ్డి, బూరుగు మణికంఠ, సాదీనేనిఉపేందర్ బూత్ అధ్యక్షులు గాదె శేఖర్, బొర్రా సత్యనారాయణ, దయ్యాలు కుమార్, వివిధ మండల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల కోసం అన్నదాతల బారులు

*మోతె,ఆగస్టు 28 ప్రభాతవార్త.*

.యూరియా కోసం రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో ఉన్న సొసైటీ వద్ద యూరియా కోసం గురువారం బారులు తీరారు. వర్షాలు అనుకూలంగా రావడంతో రైతులు ఎక్కువ మోతాదులో వరి పంటను సాగు చేసుకోవడం జరిగింది. సిరికొండ సొసైటీ వద్ద 222 బస్తాలు యురియా రావడం జరిగిందని సొసైటీ నిర్వాహకులు తెలిపారు. సొసైటీ వద్ద సుమారు 400 మంది రైతులు లైన్లు కట్టడంతో 222 మందికి యూరియా బస్తాలు అందాయి మిగతావారు సక్రమంగా యూరియా కట్టలు పంపిణీ చేయడం లేదని సొసైటీ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఒక్కొక్క రైతుకు ఒక్క కట్ట చొప్పున యూరియా ఇవ్వడంతో సాగుచేసిన వ్యవసాయానికి సరిపడడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా కట్టలు ఎక్కడ వస్తున్నాయో తెలుసుకొని సొసైటీల వద్ద నిరీక్షణ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు తెలిపారు. ప్రభుత్వం రైతులకు యూరియాను అందించి రైతులను ఆదుకోవాలని కోరారు .మండలంలో 22 ,357 ఎకరాలలో వరి సాగు అవుతుందని దీనికిగాను 2250 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని , ఇప్పటివరకు 1650 మెట్రిక్ టన్నుల యూరియా అందిందని మండల వ్యవసాయ అధికారులు చెప్తున్నారు.

## ప్రమాదకరంగా గుర్రాల దండి రోడ్డు

*బీబీనగర్, ఆగస్టు 28 ప్రభాతవార్త:*

వరుసగా కురుస్తున్న వర్షాలతో గుర్రాల దండి నుండి మగ్దుంపల్లి వెళ్లే రోడ్డు కృంగిపోయి ప్రమాదకరంగా మారింది. గుర్రాలదండి పెద్ద పలుగు 33/11 కె.వి సబ్ స్టేషన్ ముందు గల రోడ్డు కృంగిపోయి ప్రమాదకరంగా మారింది. అధికారులు పట్టించుకోని రోడ్డుని మరమ్మత్తులు చేపట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రమాదాలు జరిగే ప్రమాదం పొంచి ఉన్నదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంగూరి శంకర్ కోరారు.

## కొమ్మాయిగూడెం గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలి

*రామన్నపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త:*

కొమ్మాయిగూడెం గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించి,కుక్కల బెడదను నివారించాలని సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయం ముందు గురువారం నిరసన వ్యక్తం చేసి పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం గ్రామ కార్యదర్శి శానగుండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో బోర్ల నీరు అందక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మంచినీటి బోర్లు వేయాలని, కుక్కల బెడదతో అనేకమంది గాయాల పాలవుతున్నారని తెలిపారు. కుక్కల నివారణకు ప్రత్యామ్నాయం తీసుకోవాలని, గ్రామంలో డ్రైనేజీల దుర్గంధంతో వ్యాధులు ప్రబలుతున్నాయని, వెంటనే పారిశుద్ధం పై దృష్టి కేంద్రీకరించి, అన్ని వార్డుల్లో లైట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 30న రామన్నపేట మండల తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర రవీందర్, ఎర్ర కాటమయ్య, అంతటి నర్సింహ్, పొట్లచెర్వు నాగయ్య, సాగర్ల శేఖర్, బాణాల నవీన్ రెడ్డీ, ఎర్ర రామ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణపతి హోమంలో పాల్గొన్న కలెక్టర్

*భువనగిరి రూరల్ ఆగస్టు 28 ప్రభాతవార్త*

:వినాయకచవితి పండుగను పురస్కరించుకుని పట్టణ కేంద్రంలోని ఇందిరానగర్ అరుంధతి యూత్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన గణపతి హోమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకుడిని ప్రతిష్టించి సాక్షాత్తు అరుణాచల శివుడే ప్రత్యక్షమయ్యేలా చేశారని యూత్ సభ్యులను అభినందించారు. ఒరిస్సాలోని పూరి జగన్నాథ్ నుండి వికాస్ బృందం విచ్చేసి ప్రత్యేకంగా మట్టితో గణేషుడిని తయారు చేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు కలెక్టర్ ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ,యూత్ అధ్యక్షులు జాలిగం విఘ్నేష్ , మాజీ కౌన్సిలర్ పడిగల ప్రదీప్ , సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు , పెరుమాండ్ల ధరణి కుమార్, బండారు రవివర్ధన్, కరకాల సుదర్శన్, బట్టె సుదర్శన్, సిలివేరు రమేష్, చిలుకమారి గణేష్, బుషపాక ఈశ్వర్ బాబు, బర్రె నరేందర్, ఎడ్ల భరత్ , ఐలాపురం బాబు, దర్గాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.






## జెఇఇలో ర్యాంకు-ఢిల్లీలో సీటు

*గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త*



ఇటీవల విడుదలైన జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో తన ప్రతిభను ప్రదర్శించి ఆలిండియా ఎస్టీ కోటాలో మూడవ ర్యాంకు సాధించిన మండలంలోని రాజనపల్లి గ్రామానికి చెందిన ఆదివాసి బిడ్డ గట్టి మౌల్యశ్రీకి న్యూఢిల్లీలోని ఓ ప్రముఖ కళాశాలలో సీటు లభించింది. మూడు మాసాల క్రితం విడుదలైన జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో 99.87 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి సిఆర్ఎల్ 16వ ర్యాంకులో నిలవగా ఎస్టీ కోటాలో 3వ ర్యాంకు సాధించింది. మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామానికి చెందిన గట్టి వెంకటేశ్వర్లు, పద్మ దంపతుల కూతురు మౌల్యశ్రీ హన్మకొండలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉన్నత విద్యనభ్యసించేందుకు కష్టపడి జెఇఇ రాసింది. దానిలో ఉత్తమ ఫలితాలు సాధించగా తాజాగా నిర్వహించిన కౌన్సిలింగ్‌లో న్యూఢిల్లీలోని కూన్లీ కళాశాలలో ఎఐ ఫుడ్ టెక్నాలాజీ కోర్సులో సీటు సంపాదించినట్లు మౌల్యశ్రీ తల్లిదండ్రులు తెలిపారు. తన ప్రతిభతో ర్యాంకు సాధించి ప్రముఖ కళాశాలలో సీటు పొందిన మౌల్యశ్రీని పలువురు అభినందించారు.

## అదనంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం వినతి

*గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త*



మండలంలోని అర్హులైన నిరుపేదల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని మండలానికి అదనంగా మరికొన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు గురువారం ఆ గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులతో ఆయన మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్‌ను కలిసి మౌఖికంగా విజ్ఞప్తి చేసారు. మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేస్తున్న క్రమంలో ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరగని అభివృద్ధి మండలంలో ఇప్పుడు జరుగుతున్నదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ పూనెం యాకయ్యతో పాటు శ్రీనివాస్, రామన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మట్టి ప్రతిమలు పంపిణి చేసిన వ్యాపారి

*గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త*

మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలనే ఉపయోగించాలన్న నినాదంతో స్థానిక శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్ వ్యాపారి దొడ్డ శ్రీనివాస్ పలువురికి విఘ్నేశ్వరుడి మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణి చేసారు. గత కొన్ని సంవత్సరాలుగా మట్టి ప్రతిమల పంపిణిని కొనసాగిస్తున్న శ్రీనివాస్ ఈ వినాయకచవితికి కూడా పట్టణవాసులు పలువురికి గణపతి మట్టి ప్రతిమలు పంపిణి చేసి పర్యావరణ ప్రేమికుల అభినందనలు అందుకున్నాడు. ప్రతిమలతో పాటు ఒక్కో వెలగకాయను కూడా అందజేసారు. మట్టి విగ్రహాల వాడకం పట్ల అవగాహన కలిగించేందుకే తాను మట్టి ప్రతిమలను పంపిణి చేస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.



# జాతీయ పర్యావరణ పోటీల్లో దేశంలోనే జనగామ ముందంజ

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జాతీయ పర్యావరణ పోటీల్లో దేశంలోనే జనగామ జిల్లా విద్యార్థులు అత్యధిక భాగస్వామ్యాన్ని నమోదు చేసి జిల్లాను జాతీయస్థాయిలో 75,156 రిజిస్ట్రేషన్స్‌తో మొదటి స్థానంలో నిలబెట్టారని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మన జిల్లా - మన నీరు" కార్యక్రమంలో భాగంగా, భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించేందుకు జిల్లావ్యాప్తంగా ఇంకుడుగుంతలు నిర్మిస్తు అదే సమయంలో, వనమహోత్సవం కార్యక్రమం కింద వేలాది మొక్కలు నాటుతూ, విద్యార్థులు, సిబ్బంది, ప్రజలను పర్యావరణ పరిరక్షణ లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. ఈ సుస్థిరమైన చర్యల ఫలితంగా జనగామ జిల్లాకు ఎన్ఎస్‌సీపీ-2025లో మరింత ఉత్సాహంగా పాల్గొనడానికి అరుదైన అవకాశం లభించిందన్నారు. జులై ఫస్ట్‌న పోటీలు ప్రారంభం కాగా, అప్పటి నుండే రాష్ట్ర స్థాయిలో



జిల్లా రెండవ స్థానంలో కొనసాగిందని, ఆగస్టులో అనూహ్యంగా మొదటి స్థానానికి చేరుకుందన్నారు. ఇందుకుగాను అన్నియాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ఉన్నత విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్‌ను, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్‌కి పూర్తి చేయించి, అవగాహన కల్పించి వందశాతం స్టూడెంట్ రిజిస్ట్రేషన్స్ పూర్తి చేయించమన్నారు. అలాగే అన్ని విభాగాల జిల్లా అధికారులను సమావేశపరచి, ఈ పోటీలు కేవలం పిల్లల కోసం కాదని, విద్యార్థులు కాని వాళ్ళు కూడా పాల్గొన వచ్చని , దీనిలోని క్విజ్‌లో పాల్గొనడం ద్వారా పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెరుగుతుందని, అలాగే సర్టిఫికేట్‌ను పొందవచ్చునని అందరిని ఆకట్టుకునేల అవగాహన కల్పించామన్నారు. ఆగస్ట్ రెండవవారం నుండి దేశంలో రెండవస్థానంలో, రాష్ట్రంలో మొదటి స్థానంలో కొనసాగిన జనగామ జిల్లా ఆగస్ట్ 18నుండి దేశంలోనే మొదటి స్థానానికి చేరుకుందన్నారు. అక్కడి నుండి రెండవస్థానంలో ఉన్న మీరట్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంతో హోరాహోరీగా పోటీలో పాల్గొంటూ 10వేల స్కోర్ తేడాతో జిల్లా మొదటి స్థానం లో నిలబడిందని తెలిపారు. కలెక్టర్ మాటలను స్ఫూర్తిగా తీసుకొని ఆరోజు సెలవు అయినప్పటికీ కూడా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో 4వేలమంది పాల్గొనడం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఉత్తరప్రదేశ్‌ని అధిగమించి మొదటిస్థానం కైవసం చేసుకుందన్నారు. దీనివల్ల జిల్లాతో పాటు రాష్ట్రం కూడా మొదటి స్థానంలో నిలబడేందుకు కృషి చేసిన జిల్లా హరితదళ ప్రాజెక్ట్ అధికారి గౌసియా బేగం, విద్యార్థులకు, విద్యశాఖ అధికారులకు, స్వయం సహాయక సభ్యులకు, వివిధ శాఖల ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులను కలెక్టర్ అభినందించారు.



## ఉద్యోగుల జీవితాల్లో పదవీ విరమణ తప్పనిసరి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగుల జీవితాల్లో పదవీ విరమణ తప్పనిసరి అని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్‌రెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై రవీందర్‌రెడ్డిని ఘనంగా సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం రవీందర్‌రెడ్డి విద్యాశాఖలో సేవలందించి రాష్ట్రస్థాయిలో మహబూబాబాద్ జిల్లాను పదవ తరగతి పరీక్షల్లో మొదటిస్థానంలో నిలబెట్టేందుకు ఆయన చేసిన కృషి అమోఘం అన్నారు. పట్టుదల, క్రమశిక్షణకు మారుపేరుగా ఆయన పనిచేశారన్నారు. అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో మాట్లాడుతూ విద్యాశాఖ బలోపేతానికి రవీందర్‌రెడ్డి ప్రణాళిక ప్రకారం పనిచేశారని, క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరు అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, బిసి వెల్ఫేర్ నర్సింహస్వామి, నర్సింహమూర్తి, సురేష్, కృష్ణవేణి, విజయ, అప్పారావు, చంద్రశేఖర్ ఆజాద్, శ్రీరాములు, విజయకుమారి, సతీష్, లచ్చిరాం, బాలాజీ, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జీని కలసిన బార్ అసోసియేషన్

**భూపాలపల్లి, ఆగస్టు02, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జీగా పదవి బాధ్యతలు నూతనంగా చేపట్టి ఈవి వేణుగోపాల్‌రావును జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. హైకోర్టు ఆఫ్ తెలంగాణ జడ్జీ అండ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫోర్ట్ పోలియే జడ్జీ ఈవి వేణుగోపాల్‌రావును బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలబోజు శ్రీనివాసచారి, వైస్ ప్రెసిడెంట్ బల్ల మహేందర్, ప్రధాన కార్యదర్శి వాల శ్రావన్‌కుమార్,



జాయింట్ సెక్రటరీ సంగం రవీందర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ ఇందారపు శివ, ఈసి మెంబర్లు భూక్య రమేష్, వేశాల రవీందర్, నీలం ప్రశాంత్ పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ జాబితా విడుదల


**-30 వరకు అభ్యంతరాలు స్వీకరణ**

**కాళేశ్వరం,ఆగస్టు 28, ప్రభాతవార్త:** మహాదేవపూర్ మండలం కాళేశ్వరం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ జాబితాను వార్డుల వారిగా డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం జరిగిందని ప్రత్యేక అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే 30వ తేదీ వరకు లిఖిత పూర్వకంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో వ్రాసి ఇవ్వాలని ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ పనితీరుపై సమీక్ష సమావేశం

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్,ఆగస్టు28,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ పనితీరుపై జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో గురువారం కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి, స్పెషల్ అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ పరిధిలోని 898పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు విద్యాశాఖ తీసుకుంటున్న చర్యలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి, ఎఫ్ఆర్ఎస్, పిల్లల లెర్నింగ్ అభ్యసన సామర్థ్యాలపై ఫోకస్ చేయాలని, హాజరుశాతం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పెంచాలని, మధ్యాహ్న భోజనం ప్రభుత్వం సూచించిన ప్రకారం నాణ్యతగా అందించాలని, జిల్లాలోని పాఠశాలలో క్రీడా స్థలాలు ఉన్న చోట విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలని సూచించారు. అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాలలో ప్రభుత్వం కల్పించిన నూతన డిజిటల్ తరగతుల కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, విద్యార్థులను కూడా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు అప్పారావు, చంద్రశేఖర్ ఆజాద్, సంతోష్, విజయకుమారి, శ్రీరాములు, సతీష్, లచ్చిరాం, బాలాజీ, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

# నెత్తుటి గాయానికి 29 ఏండ్లు

**-నేడు గణపతి వర్ధంతి**

**నర్సంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:** నిరుపేద కుటుంబంలో పుట్టి కమ్యూనిస్టు బావాలు కలిగిన తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని తాను కూడా ఒక కమ్యూనిస్టుగానే బ్రతుకుతూ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగిన చొక్కం గణపతి నక్సలైట్ల చేతులో హత్యమై నేటికి 29 ఏండ్లు గడుస్తుంది. ఆ నెత్తుటి గాయాన్ని తిమ్మంపేట ప్రజలు ఎప్పటికి మరిచిపోలేనిదిగా గుర్తుంటుంది. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ దుగ్గొండి మండలంలోని తిమ్మంపేట గ్రామం కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉండేది అలాంటి గ్రామంలో చొక్కం బొందయ్య 1947లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని నైజాం సర్కారు వెట్టిచాకిరి భూస్వామ్య పెత్తందారుల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి ఎంతో మంది నిరుపేదల పక్షాన నిలబడ్డాడు. బొందయ్య సీతారామయ్య అనే మారుపేరుతో తుపాకి పట్టి తొడకొట్టి రజాకార్లను ఎదురించి నిరుపేద ప్రజలకు భూములు పంచిన ఘనత ఆయనది అలాంటి బొందయ్య వారసులలో గణపతి పెద్దకుమారుడు కాగా చిన్న కుమారుడు వెంకటేశ్వర్లు గణపతి తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడై ఆ పార్టీలో పనిచేస్తూ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నాడు. సీపీఎం పార్టీ అనుబంధ సంఘమైన డివైఎఫ్ఐలో నర్సంపేట డివిజన్ స్థాయి నాయకుడిగా ఎన్నో ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నాడు. తర్వాత వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాణానికి పలు కార్యక్రమాలు చేపట్టాడు. నర్సంపేట డివిజన్‌లో కమ్యూనిస్టులకు కాంగ్రెస్ పార్టీకి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే సమయంలో గణపతి సిపిఎం పార్టీకి అండగా నిలివాడు. ఈ క్రమంలో సిపిఎం పార్టీ నుంచి ఓంకార్ బహిష్కరణ తర్వాత గణపతి ఓంకార్‌తో పాటు ఎంసిపిఐయు పార్టీలో చేరి పార్టీ ఎదుగుదల కోసం పనిచేస్తూ గ్రామంలో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో నిత్యం కృషి చేశాడు. గ్రామస్థాయిలో జరిగిన ఎన్నికల్లో సైతం ప్రజాప్రతినిధిగా చలామణి కావడం కోసం పోటి చేశాడు. మారిన రాజకీయ పరిణామాలు, కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా గణపతి తన ముగ్గురు పిల్లల చదువుల దృష్టిలో పెట్టుకొని వారి ఎదుగుదల కోసం పనిచేసుకుంటున్న క్రమంలో నక్సలైట్లు గణపతిని టార్గెట్ చేసి హతమార్చాలనే కుట్ర పన్నాడు. ఈ క్రమంలో నక్సలైట్లు గణపతి వద్దకు వచ్చి ఆశ్రయం తీసుకొని నమ్మించి



హతమార్చారు. దీంతో 1996 ఆగస్టు 29న తిమ్మంపేట గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడి మంచి నాయకున్ని కోల్పోయామని చింతించింది. గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన ముందు వరుసలో ఉండి కొట్లాడే గణపతి కమ్యూనిస్టు పార్టీ అభ్యున్నతి కోసం జరిగిన ఎన్నో ప్రతిఘటనలను తిప్పికొట్టాడు. తన చిరకాల మిత్రుడైన అక్కపెల్లి సుదర్శన్‌తో కలిసి ఆనాడు కాంగ్రెస్ పార్టీ గుండాలు చేపట్టిన అరాచకాలను తిప్పికొడుతూ రహస్యజీవితాన్ని అనుభవించాడు. ఈ విధంగా కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసుకుంటూ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేసిన ఘనత గణపతికే దక్కింది. అలాంటి గణపతిని నక్సలైట్లు హతమార్చడం హేయమైన చర్యగా గ్రామస్తులు భావించారు. గణపతి ఆశయాలను గుర్తుంచుకోవడం కోసం గ్రామంలోని బస్టాండు ఏరియాలో గణపతి విగ్రహాన్ని నిర్మించారు. గణపతి లేని లోటును పూడ్చటం కోసం తన తమ్ముడు వెంకటేశ్వర్లు ప్రతి సంవత్సరం గణపతి విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తూ గణపతి కుటుంబానికి వెంకటేశ్వర్లు అండగా నిలుస్తున్నాడు. ప్రస్తుతం గణపతి భార్య సూరక్క తన పిల్లల ప్రయోజకాలను చేసి పొట్టకూటి కోసం కూలి పనిచేస్తూ జీవనం గడుపుతుంది. ప్రజా సమస్యలను తమ సమస్యలుగా భావించి ప్రజల కోసం ప్రాణాలర్పించిన ఆ తండ్రి కొడుకుల చిరకాల స్మృతులు గ్రామంలో ఎల్లకాలం ఉంటాయి.

## కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

దుగ్గొండి, ఆగస్టు 28, ప్రభాతవార్త




కార్మికుల హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి ఉద్యమించాలని సిఐటియు బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కాటం రాజు అన్నారు. మండల కేంద్రంలో గురువారం సిఐటియు బిల్డింగ్ అండ్ వర్కర్స్ కన్స్ట్రక్షన్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల లేబర్ సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న పథకాలను ఇన్సు రెన్స్ కంపెనీలకు అప్పగిస్తే ఉద్యమాలు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి 12 గంటల పనిదినాన్ని అమలు చేయాలని కార్మికుల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టే విధంగా చేస్తుందన్నారు. సంక్షేమ బోర్డును ప్రభుత్వం చేతుల మీదుగా నడుపాలన్నారు. ప్రైవేటు వారికి అప్పగిస్తే కార్మికులతో ఉద్యమాలు చేస్తామన్నారు. సంక్షేమ బోర్డు నిధులను ఇతర రంగాలకు మళ్లించవద్దన్నారు. ప్రమాద మరణానికి ఆరు లక్షల 30వేల రూపాయల నుండి 10లక్షల వరకు పెంచాలన్నారు. సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. 55 ఏళ్ల దాటిన కార్మికులకు ఆరువేల రూపాయల పెన్షన్ ఇవ్వాలన్నారు. కార్మికులకు పది గంటల పనిదినం తీసుకొచ్చి వారి శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టాలని ప్రయత్నం చేస్తుందన్నారు. అనంతరం సిఐటియు కన్వీనర్‌గా బోళ్ల కొమురయ్యను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా సంపత్, బిక్షపతి, సురేష్, రమేష్, సారన్న, రాజక్క, మహేందర్, రవి, రాజులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బోళ్ల కొమురయ్య, సొఐటియు జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోళ్ల సాంబయ్య, రైతు సంఘం నాయకులు, నర్సింహారెడ్డి, బ్రహ్మాచారి, కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ వేడుకలు

దుగ్గొండి, ఆగస్టు 28, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలను బుదవారం ఘనంగా నిర్వహించారు. గృహాలను శుభ్రం చేసుకొని చిన్నా పెద్దా తలంటు స్నానాలు చేసి కొత్తబట్టలు ధరించి తీపి పాయసం చేసుకుంటారు. మండపాల వద్ద విఘ్నేశ్వరున్ని ప్రతిష్ఠించి వినాయక చవితి సందర్భంగా మండల కేంద్రం ముద్దునూరు నాచినపల్లి, కేశవపురం, తిమ్మంపేట, గిర్నిబావి, తొగర్రాయి, మల్లంపల్లి, మందపల్లి, అడవిరంగాపురం గ్రామాల్లో ఘనంగా మండల కమిటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, గణపతి కమిటీ అధ్యక్షులు రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు అమ్మ కుమారస్వామి, కొక్కరకొండ ఆంజనేయులు, కట్టయ్య, బుడిగొండ సతీష్, సురేష్, సుధాకర్, కొక్కరకొండ అశోక్, కిరణ్, మధుకర్, సుమన్, అభిలాష్, అమ్మ తరుణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఓటర్ లిస్ట్ విడుదల

చెన్నారావుపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల్లో అధికారులు గురువారం ఓటర్ లిస్ట్ జాబితాను విడుదల చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు కొద్ది రోజుల్లో జరుగనున్నాయి. ఇప్పటికే సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఓటర్ జాబితాను సిద్ధం చేశారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఓటర్ల తుది జాబితాను అన్ని గ్రామపంచాయతీల్లో వార్డుల వారిగా పంచాయతీ కార్యదర్శులు విడుదల చేసి నోటీస్‌బోర్డులపై ప్రజలకు అందుబాటులో ఉంచారు.అలాగే స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సైతం ఇందుకు సంబంధించిన జాబితాను అధికారులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడివో శ్రీవాణి మాట్లాడుతూ జాబితాలో ఎలాంటి తప్పిదాలు ఉన్నా తమకు తెలియజేయాలన్నారు.

## సీజనల్ వ్యాదులపై అవగాహన

దుగ్గొండి, ఆగస్టు 28, ప్రభాతవార్త



ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక వైద్యాధికారి డా.రాకేష్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి హైస్కూల్‌లో గురువారం కిషోరరక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. దగ్గు జలుబు, చికెన్‌గున్యా మలేరియా, న్యుమోనియాపై పరీక్షలు నిర్వహించారు. ఈ వర్షాకాలంలో కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. కాచ్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. డా.భరత్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు భద్రమ్మ, ఎల్పీ స్వప్న, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఏఎన్ఎం కోమల, ఉపాధ్యాయులు, ఆవుల దేవేందర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక దారి కోసం మూడు శాఖల అధికారుల పరిశీల

నర్సంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త



పట్టణంలోని ద్వారకపేట గ్రామ శివారులో నిర్మించిన స్మశాన వాటికకు పోవడానికి దారి కోసం గత కొన్ని సంవత్సరాల నుంచి ఉండటంతో గురువారం మూడు శాఖల అధికారులు దారి కోసం పరిశీలన చేశారు. గ్రామానికి స్మశాన వాటిక ఉండాలనే ఉద్దేశంతో కుమ్మరి కుంట కాల్వ సమీపంలో స్మశానవాటికను నిర్మించారు. ఈ సమ్మశాన వాటికకు పూర్వం నుంచి ఒక దారి ఉండేదని ఆ దారి నుంచే శవాలను తీసుకుపోయేవారమని గ్రామస్తులు తెలిపారు. ఈ గ్రామానికి చెందిన మొట్ల రాజిరెడ్డి పత్తిమిల్లు నిర్మించి మిల్లు ముందు నుంచి శవాలు పోవడానికి వీలు లేదని ఇటువైపు నుంచి దారి లేదని అడ్డుకోగా కొంత కాలం నుంచి గ్రామస్తులకు రాజిరెడ్డికి మధ్య వివాదం నెలకొంది. అదేవిధంగా 250 సర్వే నెంబర్‌ను ఆనుకొని కుమ్మరికుంట చెరువు నుంచి పోయే కాల్వ పక్క నుంచి స్మశానవాటికకు దారి ఇస్తానని రాజిరెడ్డి అంటున్నాడు. అయితే ఈ కాల్వ పక్కనే సంపత్‌రెడ్డి అనే వ్యక్తి ఒక షెడ్‌ను నిర్మించుకున్నాడు. స్మశానవాటికకు కాల్వ పక్క నుంచి దారి తీస్తే తన షెడ్డు తీసివేయాల్సి వస్తుందని అందు కోసం సంపత్‌రెడ్డి ససేమీరా అంటున్నాడు. వీరిరువురు మధ్య నెలకొన్న స్థల వివాదంతో స్మశానవాటికకు దారిలేకుండా పోయింది. దీంతో రెవిన్యూ శాఖ తరుపున తహసీల్దార్ రవిచందర్‌రెడ్డి, మున్సిపల్ శాఖ నుంచి కమిషనర్ కాటం భాస్కర్, వీరితో పాటు నీటి పారుదల శాఖ అధికారులు స్మశానవాటిక దారి కోసం పరిశీలన చేశారు. కొంతమంది పత్తిమిల్లు ముందు నుంచే దారి ఉండటుండగా మరికొంత మంది అధికారులు సైతం కాల్వ పక్క నుంచి దారి తీస్తామని నిర్ణయించడంతో సందిగ్ధం నెలకొంది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ దారి నిర్ణయించేది మున్సిపల్ అధికారులే అని రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోవాల్సి ఉందని తెలిపారు.

## మండపాల వద్ద విద్యుత్ సరఫరాతో అప్రమత్తంగా ఉండాలి

చెన్నారావుపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త

గణపతి మండపాల వద్ద కొనసాగుతున్న విద్యుత్ సరఫరా పట్ల భక్తులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ ఏఈ జోగానంద్ అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వాడవాడన గణపతి మండపాలు ఏర్పాటు చేసుకోగా ప్రభుత్వం వీరికి విద్యుత్ సరఫరా ఇస్తుంది. కాగా విద్యుత్ సరఫరా ఎలా ఏర్పాటు చేసుకున్నారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారనే వాటిపై ఏఈ శుక్రవారం పలు గ్రామాలలో వెళ్లి మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏఈ భక్తులకు నిర్వాహకులకు పలు సలహాలు సూచనలు అందించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ జరిగే ప్రమాదం ఉందన్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా సరఫరా నిరంతరం కొనసాగుతుందన్నారు. దీని కోసం భక్తులు ముందస్తుగా ప్రమాదాల నివారణకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

నర్సంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త



స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆర్టీసీ బీసీ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గొలనకొండ వేణు సీఎంను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, రేవంత్ రెడ్డి సీఎం కావాలని ఆర్టీసీ కార్మికులు వందకు వంద శాతం క్రియాశీలకంగా పని చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యం వచ్చి కూడా రెండు సంవత్సరాలు కావస్తుందని, కానీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఎజెండాలో ఇచ్చిన హామీ ప్రకారం ఆర్టీసీని పూర్తి స్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేసి, అపాయింటెడ్ డేట్ ను ప్రకటిస్తామన్న హామీని విస్మరించడం చాలా బాధాకరమన్నారు. అడుగు దూరంలో ఆగిన ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవం.ఆర్టీసీ ప్రభుత్వ విలీనం 90 శాతం పూర్తి అయ్యిందని, ఒకే ఒక్క కలం పోటుతో విలీనం తేదీ కోసం 40 వేల మంది ఆర్టీసీ కార్మికులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని అన్నారు. మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీ కార్మికులుగా మేమందరం విజయవంతంగా కృషి చేయడం వలన ప్రభుత్వానికి పేరు, ప్రతిష్టలు తీసుకురావడమే కాకుండా ఇటీవల 200 కోట్ల మంది మహిళా ప్రయాణీకులు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకొని 6,700 కోట్ల డబ్బును ఆదా చేసుకొని సంబురాలు చేసుకున్నాం. ఒక బస్సులో రెండు బస్సుల మందికి పైగా ప్రయాణీకులు జర్నీ చేస్తున్నా ఓపికతో డ్యూటీలు చేస్తున్నాం. తెలంగాణ రైతంగానికి 9 రోజులలో 9 వేల రూపాయల కోట్లు జమ చేసి రికార్డు సృష్టించిన సీఎం రేవంత్ రెడ్డికి ఆర్టీసీ ప్రభుత్వ విలీన అపాయింటెడ్ డేట్ ను అమలు చేయడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. వేతన సవరణ కోసం ఆర్టీసీకి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని, తద్వారా ప్రభుత్వ విలీనం చేస్తే యావత్తు ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని వేణు విజ్ఞప్తి చేశారు.

## ప్రమాదాలు పొంచిఉన్నాయి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చెన్నారావుపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త



కురుస్తున్న భారీ వర్షాలతో ప్రమాదాలు సంబవించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ మహ్మద్‌అబీద్‌అలీ అన్నారు. ఈ మేరకు గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో మండలంలో జలాశయాలు పూర్తి స్థాయిలో నిండుకొని మత్తళ్లు పోశాయన్నారు. మరో మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. దీంతో ప్రజలు జాగ్రత్తగా ఉండటం మంచిదన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజల సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని వాగులు లోలెవల్ కాజ్వేలకు దూరంగా ఉండాలన్నారు. అలాగే పూరిగుడిసెలు కూలిపోవచ్చని విద్యుత్ ప్రమాదాలు జరుగవచ్చన్నారు. వాహనదారులు సైతం నిదానంగా వెళ్లాలన్నారు. ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే అత్యవసర పోలీస్ 100, 108 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## అపరిశుభ్రతే అనారోగ్యాలకు కారణం

చెన్నారావుపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త

ప్రస్తుతం వ్యాపించే సీజనల్ వ్యాదులకు అపరిశుభ్రతే కారణమని డిప్యూటీ డెమో అనిల్‌కుమార్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఆదేశాల మేరకు నర్సంపేట సీపీ యూనిట్, చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జల్లి గ్రామ పరిధిలోని బోడతండాలో ఇటీవలే డెంగ్యు కేసులు నిర్ధారణ అయ్యాయి. ఈ మేరకు డిప్యూటీ డెమో మండలానికి చేరుకొని తండాను సందర్శించారు. డెంగ్యు నివారణ చర్యలు ఎలా చేపట్టారో పరిశీలించారు. వ్యాది నిర్ధారణ పరిసర ప్రాంతాలను, నివాసాలలో స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇండ్ల ముందు నీటిని నిల్వ ఉంచరాదన్నారు. చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రత పాటించడం ఎంతో మంచిదన్నారు. లేనిపక్షంలో వ్యాదులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఏమాత్రం అనారోగ్యానికి గురైన ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ నంద, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత, ఆరోగ్య సిబ్బంది కవిత, శివాజీ, లలిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.